## వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని తనిఖీ చేసిన మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ




తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 29 డిసెంబర్ 2024 | పేజీలు-18


## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు

# నష్టపరిహారం అందించాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్28:**

నారాయణపేట జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు సీ సెక్షన్,పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం అందించడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని సి సెక్షన్ సిబ్బందిని కలెక్టర్ ప్రశ్నించారు. బడ్జెట్ రాలేదని, ప్రతిపాదనలు పంపించడం జరిగిందని సి సెక్షన్ అధికారి తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లింపు సిబ్బంది దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతీ మూడు నెలలకోసారి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కు ఉపకార వేతనాలు అందించాలన్నారు. సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల నమోదు, వివిధ స్థాయిల్లో ఉన్న కేసుల వివరాలను వెల్లడించారు. 2022 లో 7 పెండింగ్ కేసులు ఉన్నాయని, 2023 లో 8 పెండింగ్ కేసులకు సంబంధించి - మిగతా2లో

## దొంగలను పట్టుకున్న నారాయణపేట జిల్లా పోలీసులు

**అర్ధరాత్రి వేళ,తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్**

**పాత నేరస్తుడి అరెస్ట్:డీఎస్పీ నల్లపు లింగయ్య.**

**కేసు చేదించడంలో బాగా పనిచేసిన పోలీసులకు రివార్డు**




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి**

నారాయణపేట జిల్లా పరిధిలో అర్ధరాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య తెలిపారు.నారాయణపేట జిల్లా పరిధిలో గత కొంతకాలంగా మరికల్ నారాయణపేట దామరగిద్ద నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్, మక్తల్, కోస్గి తది తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడిన నేరస్తునికి సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డి.ఎస్.పి నల్లపు లింగయ్య పోలీస్ అధికారులతో - మిగతా2లో

## తల్లీబిడ్డ హత్య కేసులో

# ముగ్గురికి జీవిత ఖైదు

### ముగ్గురికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చిన రంగారెడ్డి జిల్లా అడిషనల్ కోర్టు






**చేవెళ్ల డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):**

తల్లీబిడ్డను చంపిన కేసులో ముగ్గురికి జీవిత ఖైదు విధిస్తూ రంగారెడ్డి అడిషనల్ జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పెద్ద ఉమ్మెంతాలకు చెందిన అలవేలుకు, కండ్లపల్లి గ్రామానికి చెందిన చేవెళ్ల శ్రీనివాస్ తో పెద్దల సమక్షంలో 2007లో వివాహం జరిగింది. అయితే వీరి పొలం పక్కనే ఉండే చేవెళ్ల కుమార్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకొని.. 2010లో అతన్ని తీసుకొని హైదాబాద్ లోని బోరబండకు వెళ్లి అతనితో కాపురం పెట్టింది. ఆమె భర్త పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వీరిద్దరిని పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా అలువేలు కుమార్ తోనే ఉంటానని చెప్పడంతో గ్రామ పెద్దలు రూ.50 వేలు జరిమానా విధించి మళ్లీ ఊరిలో అడుగు పెట్టొద్దని హెచ్చరించారు. ఆ తర్వాత అలవేలు కుమార్ కు ఒక కొడుకు పుట్టాడు. ఈ సమయంలో వీళ్లు మొయినాబాద్ మండలం ముర్తుజాగూడలోని రత్నకుమారి గార్డెన్లో పనిచేస్తున్నారు. అలివేలు ఇతరులతో మాట్లాడుతుందని కుమార్ అనుమానం పెంచుకోవడంతో పాటు ఆమె మరో సారి గర్భం దాల్చడంతో అబార్షన్ - మిగతా2లో

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించాలి

-మొదటిపేజీ తరువాయి

నష్టపరిహారం అందలేదని డిఎస్పి తెలపగా, కేసు నమోదు అయిన వెంటనే బాధితుల అకౌంటు డీటెయిల్స్ ఇవ్వాలని సి సెక్షన్ అధికారిని డిఎస్పీ కోరారు. ఇక 2024 లో మొత్తం 30 కేసులు ఎఫైర్ అయ్యాయని, వివిధ దశలలో ఉన్నాయని డీఎస్పీ వివరించారు. ఆయా కేసుల్లో బాధితులకు నష్టపరిహారం బడ్జెట్ లేని కారణంగానే చెల్లించలేదని సి సెక్షన్ అధికారిని కలెక్టర్ కు వివరించారు. బాధితులకు ఇచ్చే నష్టపరిహారం విషయంలో ఇతర జిల్లాల అధికారులు ఎలాంటి నిబంధనలు పాటిస్తున్నారో తెలుసుకొని వాటినే అనుసరించాలని పోలీసు శాఖ, సీ సెక్షన్ అధికారులకు కలెక్టర్ సూచించారు. అయితే 2016 లో నమోదైన ఓ కేసు నాలుగు నెలల క్రితం కంజెమ్మన్ అయిందని, కానీ అప్పట్లో నారాయణపేట జిల్లా ఏర్పాటు కాలేదని, మహబూబ్ నగర్ జిల్లా నుంచే నష్టపరిహారం అందజేయాల్సి ఉంటుందేమోనని డిఎస్పి లింగయ్య అభిప్రాయ%శీ% వ్యక్తం చేశారు. సివిల్ రైట్స్ పై గ్రామాలలో అవగాహన సదస్సులు చేస్తున్నారా లేదా అని కలెక్టర్ అడగడంతో కొటేషన్ పద్ధతిలో అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.సమావేశంలో దళిత సంఘం నాయకుడు మాట్లాడుతూ.. 1994లో జిల్లా కేంద్రం సమీపంలోని ఎర్రగుట్ట వద్ద దళితులకు ఇచ్చిన భూమి పట్టాలలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు.ఈ విషయం గత సమావేశంలో కూడా దృష్టికి తీసుకు వచ్చారని వాటి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డిఓ,తహసిల్దార్ కు సూచించారు. మరో దళిత సంఘం నాయకుడు కిష్ట్యా నాయక్ మాట్లాడుతూ నారాయణపేట మండలంలోని పలు గిరిజన తండాలకు కలిపి ఒకే మిషన్ భగీరథ ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేయడం వల్ల తండాలలో నీటి సమస్య తలెత్తిందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ మిషన్ భగీరథ ఈ ఈ కి తెలిపి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణం చేపట్టని కారణంగా నిధులు వెనక్కి వెళ్ళిపోయాయని కిష్ట్యా నాయక్ తెలపడంతో, పరిశీలించాలని ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని గిరిజన తండాలలో బాల్యవివాహాలు జరుగుతున్నాయని కిష్ట్యా నాయక్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన కలెక్టర్ తండాలలో బాల్యవివాహాలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బి డబ్ల్యు ఓ జయను ఆదేశించారు. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని దళిత సంఘం నాయకులు సమావేశంలో కలెక్టర్ ను కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ బేన్ షాలం,ఆర్డీవో రామచంద్రనాయక్, సాంఘిక సంక్షేమ అధికారి ఉమాపతి, జిల్లా వైద్యాధిక శాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్,తదితరులు పాల్గొన్నారు.

## దొంగలను పట్టుకున్న నారాయణపేట జిల్లా పోలీసులు

-మొదటిపేజీ తరువాయి

కలిసి పత్రిక సమావేశం ఏర్పాటుచేసి నిందితుని వివరాలు వెల్లడించారు.నిందితుని వివరాలు: చాపలి భాస్కర్ తండ్రి మహదేవ్, వయస్సు : 35 సంవత్సరాలు , కులం : ముదిరాజ్ , వృత్తి :కూలీ, ఉట్కూర్ గ్రామం మరియు మండలం,నారాయణపేట జిల్లా, ప్రస్తుతం చంపాపేట, హైదరాబాద్.నిందితుని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు: 248 గ్రాముల బంగారం విలువ దాదాపు 19,40,000/- (పందొమ్మిది లక్షల నలభై వేలు )వెండి దాదాపు 1400 గ్రాములు విలువ దాదాపు 1,50,000/- (లక్ష యాభై వేల రూపాయలు)ఒక ఐరన్ రాడ్ ఒక క్యారీ బ్యాగ్ ఊట్కూరు మండల కేంద్రానికి చెందిన చాపల భాస్కర్ తండ్రి పేరు మహాదేవ్ అనే వ్యక్తి పాత నేరస్థుడు. ఇతను గతంలో మక్తల్, ఊట్కూరు, మద్దూరు తదితర ప్రాంతాల్లో రాత్రిపూట ఇంటి తాళాలు పలగగొట్టి సొమ్ము దొంగిలించిన దొంగతనం కేసులలో అరెస్ట్ కబడి జైలుకు వెళ్ళినాడు. అదే క్రమంలో ఇతను గతంలో తన గొంతు కోసుకొని ఆత్మహత్య ప్రయత్నం కూడా చేసినాడు. మహబూబ్నగర్ జైల్లో ఉండగా వైద్యం నిమిత్తం ఇతని పోలీస్ ఎస్కార్ట్ మహబూబ్నగర్ జనరల్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా ఇతను మహబూబ్నగర్ జనరల్ హాస్పిటల్ నుండి 2018 ఆగస్టు 10వ తారీఖున పోలీస్ ఎస్కార్ట్ నుంచి తప్పించుకున్నాడు.ఆ తర్వాత కొంతకాలం బెంగళూరులో ఉండి తిరిగి హైదరాబాద్కు వచ్చి అక్కడ కాటేదాన్ ఏరియాలో కొంతకాలం కూలీ పని చేసి అక్కడి నుండి హైదరాబాదులోని చంపాపేట్ ఏరియాలో గల సరస్వతి నగర్ లో నివాసం ఉంటున్నాడు. ప్రస్తుతం అక్కడే నివసిస్తున్నాడు. అతను తన ఖర్చులకి డబ్బులు సరిపోకపోవడంతో తిరిగి గత రెండు సంవత్సరాలుగా దొంగతనాలు చేయడం మొదలుపెట్టి నారాయణపేట, మరికల్, మక్తల్, వికారాబాద్ జిల్లాలోని కొడంగల్, బొమ్రాస్పేట్, పరిగి ఏరియాలలో చాలా దొంగతనాలకు పాల్పడినాడు. అదే క్రమంలో ఈరోజు తెల్లవారుజామున మరికల్లో దొంగతనం చేయడానికి రాగా వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా కనిపిస్తే పట్టుకొని విచారించగా ఇతను నారాయణపేట, మరికల్, మక్తల్, కోస్గి కి సంబంధించిన దాదాపు 13 కేసులు రాత్రిపూట ఇంటి తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేయడం జరిగింది అని అట్టి దొంగతనాలకు సంబంధించి నిందితుని వద్ద నుండి మొత్తం సుమారు 284 గ్రాముల బంగారం, 1400 గ్రాముల వెండి మరియు అతని దొంగతనం చేయడానికి ఉపయోగించే ఒక ఐరన్ రాడ్ అతని బ్యాగును స్వాధీనం చేసుకొని నేరస్తుని రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు.ఇట్టి కేసులు చేదించడంలో బాగా పనిచేసిన మరికల్ సీఐ,కె.రాజేందర్ రెడ్డి, నారాయణపేట సిఐ,శివ శంకర్, మరికల్ ఎసై రాములు, నారాయణపేట ఎసై వెంకటేశ్వర్లు, అలాగే మరికల్ మరియు నారాయణపేట క్రైమ్ సిబ్బందిని అయిన ఎస్ రవీందర్ నాథ్, తిరుపతి రెడ్డి, లింగమూర్తి,అంజనేయులు, రాములు లను డీఎస్పీ అభినందించి క్యాష్ రివార్డ్ ఇవ్వడం జరిగింది.

## తల్లీబిడ్డ హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

-మొదటిపేజీ తరువాయి

చేసుకోవాలని ఒత్తిడి పెంచాడు. కానీ, ఆమె వినకపోవడంతో తన స్నేహితులైన కండ్లపల్లి గ్రామానికి చెందిన చేవెళ్ల రాజన్న, చేవెళ్ల సాయన్న, మేకల రాజు అలియాస్ వెంకటేశ్, మైలారం శ్రీశైలంతో కలిసి అలివేలును చంపాలని ప్లాన్ వేశాడు. ఈ పథకంలో భాగంగా 2012 మే7న ర్యాకంచర్లలోని తిరుమలనాథ ఆలయానికి వెళ్లామని చెప్పి ఆటోలో బయల్దేరారు. పథకం ప్రకారం మార్గమధ్యలో పెట్రోల్ బంక్ వద్ద బాటిల్లో పెట్రోల్ పోయించుకున్నాడు. ఈ సమయంలో మిగితా నిందితులు వచ్చి యాడ్ అయ్యారు. చేవెళ్ల మండలం ఆలూరు సమీపంలోని ఓ పొలంలోకి తీసుకెళ్లి.. కత్తితో గొంతు కోసి చంపేశారు. శిశువును కూడా గొంతు నులిమి ఆమెతో పాటు చెరుకు కట్టెల్లో చుట్టి పెట్రోల్ పోసి నిప్పు అంటించి అక్కడి నుంచి ఫామ్ హౌస్ కు వెళ్లిపోయారు. సెక్యూరిటీ గార్డులు అలివేలు గురించి ఆరా తీయగా... తెల్లారి వెళ్లి పోలీసులకు మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చాడు. కాగా, పొలం యజమాని తోట ఆగమయ్య గ్రామ సెక్రటరీకి విషయం చెప్పగా.. ఆయన ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి పోలీసులకు రిపోర్ట్ ఇచ్చాడు. చేవెళ్ళ పోలీసులు 2013 ఏప్రిల్ 25న చార్జిషీటు దాఖలు చేసి ఎల్బీనగర్లోని పదో అడిషనల్ జిల్లా కోర్టుకు సమర్పించారు. విచారణ చేపట్టిన జడ్జి జయలక్ష్మి సాక్షాధారాలు పరిశీలించి శుక్రవారం ముగ్గురికి (మరో నిందితుడు మైలారం శ్రీనివాస్ 2020లో చనిపోయాడు)కు జీవిత ఖైదుతో పాటు రూ.40 వేల చొప్పున జరిమానా విధించారు. ఈ జరిమానా అమౌంట్ బాధిత కుటుంబ సభ్యులకు పరిహారంగా అందించాలని సూచించారు.

### డబ్బుల కోసం వ్యక్తిని చంపిన ఇద్దరికి జీవిత ఖైదు

డబ్బుల కోసం వ్యక్తిని హత్య చేసిన ఇద్దరికి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.10వేల చొప్పున జరిమానా విధించింది. చేవెళ్ళ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం రేగడి ఘనపురానికి చెందిన గూడురు కుమార్ అలియాస్ కొమురయ్య వ్యవసాయం చేస్తూ, కుర్వ రామచంద్రయ్య గొర్రెలు కాస్తూ జీవనం సాగిస్తున్నారు. వీళ్లు ఖానాపూర్ గ్రామానికి చెందిన పంబాల శ్రీరాములు(60)పై 2015 అక్టోబర్ 22న రాత్రిపూట దాడి చేసి రూ.11 వేలు దోచుకున్నారు. ఈ క్రమంలో బాధితుడి ప్రైవేట్ భాగాలను గాయపరచడంతో తీవ్ర రక్తస్రావం కాగా.. కుటుంబ సభ్యులు గమనించి చేవెళ్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడే చికిత్స పొందుతూ చనిపోయాడు. దీంతో మృతుడి కొడుకు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాక్షాధారాలు సేకరించి 2016 ఫిబ్రవరి 16న చార్జిషీటు ఫైల్ చేసి ఎల్బీనగర్లోని పదో అడిషనల్ జిల్లా కోర్టుకు సమర్పించారు. విచారణ చేపట్టిన జడ్జి జయలక్ష్మి శుక్రవారం ఇద్దరికి జీవిత ఖైదు, రూ.6 వేల చొప్పున జరిమానా విదిస్తూ తీర్పునిచ్చారు.

## వార్షిక తనిఖీలలో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలిసు కార్యాలయాన్ని తనిఖీ చేసిన మల్టీ జోన్- ఐజి సత్యనారాయణ

**సంగారెడ్డి, డిసెంబర్ 28 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** :- వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం నాడు, సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని మల్టీ జోన్-%××% ఐజి సత్యనారాయణ సందర్శించారు. పుష్ప గుచ్ఛం అందించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు . అనంతరం ఐజి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ నందు గౌరవ వందనం స్వీకరించారు. సిబ్బందికి టర్న్ అవుట్ మరియు మొబైల్ డ్రిల్, వెపన్ డ్రిల్ తనిఖీ చేశారు. అనంతరం ఆర్మ్డ్ రిజర్వ్ కార్యాలయంలో ఆ విధంగా రికార్డులను, ఆయుధగారాన్ని తనిఖీ చేశారు. మోటార్ వెహికల్ సెక్షన్ నందు ఇన్స్పెక్షన్ చేస్తూ ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వెహికల్ కండిషన్, రికార్డు మెయింటెనెన్స్ తదితర అంశాల గురించి తనఖీ చేయడం జరిగింది.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని అడ్మిన్ విభాగంలో వివిధ సెక్షన్లలో పనిచేసిన సిబ్బందితో ఐజి గారు మాట్లాడుతూ.. సిబ్బంది బిల్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని, పోలీస్ సిబ్బంది 24 బి 7 విధులలో బిజీగా ఉంటారని, వారికి రావాల్సిన ఇంక్రిమెంట్స్, సరెండర్ లీవ్స్, రివార్డులు, అవార్డులు, సర్వీస్ బుక్ మెయింటెనెన్స్ వంటి విషయాలను గుర్తు చేయాల్సిన బాధ్యత అడ్మిన్ విభాగము సిబ్బందిగా మీపై ఎంతగానో ఉందని పై విషయాలను అడ్మిన్ విభాగం అధికారి ఏవో ఇ. కళ్యాణి గారు మానిటర్ చేస్తూ సిబ్బంది యొక్క వెల్ఫేర్ చూడాలన్నారు. అనంతరం యస్.బి, డి.సి.ఆర్.బి సెక్షన్లను తనిఖీ చేస్తూ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను పూర్తి నిబద్ధతతో నిర్వహించాలని ఏ రికార్డు కూడా పెండెన్సీ లేకుండా ప్రతి ఒక్క రికార్డును అప్డేట్ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా యస్.హెచ్.ఓ.లకు వివిధ క్రైమ్ లలో సలహాలు సూచనలు అందించాలని అన్నారు. ఎస్.బి, డి.సి.ఆర్.బి అనేవి జిల్లా పోలీస్ శాఖకు ప్రధాన మైనవని, వివిధ కేసులలో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాల్సిందిగా ఇన్వెస్టిగేషన్ అధికారులకు సలహాలు సూచనలు ఇవ్వాలని గుర్తు చేశారు .అదేవిధంగా ఎస్పి జిల్లాలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలన్నారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ... జిల్లాలు వేరైనప్పటి నుండి సంగారెడ్డి జిల్లాలో సిబ్బంది కొరత ఉన్నప్పటికీ జిల్లా యంత్రాంగం అంతా క్రైమ్ డిటెక్షన్, లా అండ్ ఆర్డర్ విషయాలలో, మాదకద్రవ్యాల నిర్మూలన, ట్రాఫిక్ సమస్యను నియంత్రించడం వివిధ బందోబస్తులలో పూర్తిస్థాయిలో విధులు నిర్వహించడం జరుగుతుందని, ఐజి గారు వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేట్ పెరిగినప్పటికీ సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అవలంబిస్తున్న వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు, ప్రజల వెల్ఫేర్ కొరకు చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక చొరవతో ట్రాఫిక్ రద్దీని నియంత్రించడానికి కొత్తగా ట్రాఫిక్ ఈ బైక్స్ ను ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా ఎక్కువ ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతంలో ట్రాఫిక్ డైవర్షన్స్, కొన్ని యూటర్న్స్ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రధానంగా రహదారులైన రెండు నేషనల్ హైవేలు ఉన్నాయని, ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మాదకద్రవ్యాల నిర్మూలనకు %ూ- ఛీుV% ను ఏర్పాటు చేసి సత్ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీసుల పనితీరును అభినందించారు. అదేవిధంగా డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి ఎలాంటి అల్లర్లు గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. యువత మద్యం సేవించి, డ్రంకెన్ కండిషన్లో వాహనాలు నడపడం, పార్టీలలో డీజేలు ఏర్పాటు చేయడం నిషేధమని, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా 30,30%ఖు% పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, జిల్లా పోలీస్ శాఖకు సహకరించవలసిందిగా జిల్లా ప్రజలను కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అడ్మిన్ ఎ. సంజీవ రావ్, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి డీఎస్పీ లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి జిల్లా ఇన్స్పెక్టర్, ఆర్.ఐలు తదితరులు ఉన్నారు.

## శనగ పంటల్ తెగుళ్లు - సస్యరక్షణ



జహీరాబాద్, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి న్యూస్ )

నియోజకవర్గ బర్దిపూర్ గ్రామంలో ఝరాసంగం మండల వ్యవసాయ అధికారి వెంకటేశం పలు పంటలను పరిశీలించడం జరిగింది ప్రస్తుతం శెనగ పంట సుమారు 20 నుండి 30 రోజుల ఉంది బెట్ట వాతావరణ పరిస్థితుల్లో మరియు అధిక వర్షపాతం, మబ్బులు కూడిన వాతావరణం రబ్బరు పురుగు, ఉధృతి ఎక్కువగా ఉంటుంది. దీని నివారణకు క్వినాల్ పోస్ 400ml ఎకరానికి లేదా క్లోరిపైరిపోస్ 400ml వారం రోజుల వ్యవధిలో 2 - 3 సార్లు పిచికారీ చేయాలి శెనగ పచ్చ పురుగు పూత, పిందె దశలో రాత్రి పూట ఉష్ణో గ్రతలు ఎక్కువ పెరిగితే వస్తుంది. ఎండు తెగులు దీని నివారణ కాపర్ ఆక్సి క్లోరైడ్ పిచికరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి వినోద్, రైతులు కాశినత్ పటేల్, దిగెంబర్, సృజన్, పండరి, వీరయ్య స్వామి, మాణిక్ పాల్గొన్నారు.

## వైద్య చికిత్స కోసం హోప్ ఫౌండేషన్ చేయూత

-కొండ విజయ్ కుమార్



శేరిలింగంపల్లి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):

హోప్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతం చేయాలని భారతీయ స్టేట్ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ భాస్కర్, రీజియన్ మేనేజర్ వెంకట్ నారాయణ లు తెలిపారు. చందానగర్ హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన సేవా కార్యక్రమం లో పాల్గొన్న బ్యాంకు అధికారులకు ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న లక్ష్మి అనే మహిళకు హోప్ ఫౌండేషన్ ద్వారా రూ 20 వేల రూపాయల చెక్కును బ్యాంకు అధికారుల చేతుల మీదుగా బాధితురాలకు అందచేసారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. తమ హోప్ ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న వారికి సహాయం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి కుటుంబ సభ్యులు హోప్ ఫౌండేషన్ సభ్యులు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు ల్యాండ్ మార్క్ హాస్పిటల్ ఆధ్వర్యం లో ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంప్

మల్లంపేట్,డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):

మల్లంపేట్ లో హనుమాన్ టెంపుల్ ప్రక్కన ఉన్నటువంటి సహజ హాస్పిటల్ లో ఈ రోజు (ఆదివారం) న ల్యాండ్ మార్క్ హాస్పిటల్ ఆధ్వర్యం లో ఫ్రీ మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ జి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థోపెడిక్,జనరల్ ఫిజీషియన్ మరియు డయాబెటీస్ డాక్టర్లు రావడం జరుగుతుందని చెప్పారు. హాస్పిటల్ కు వచ్చిన వాళ్ళందరికి ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు షుగర్,బి.పి,బోన్ డెన్సిటీ టెస్ట్ చేసి ఉచితంగా వైద్యసలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా భారత్ వికాస్ పరిషత్ వారి ద్వారా ఉచితంగా జైపూర్ కృత్రిమ అవయవాలు (కాళ్ళు,చేతులు) కూడా అమర్చబడును అని ఈ అవకాశాన్ని మల్లంపేట్ ప్రజల తో పాటు పరిసర కాలనీల ప్రజలు ఉపయోగించుకోగలరని కోరుతున్నాను అని ఏమైనా సందేహాలు ఉంటే 9573322493 ఫోన్ నంబర్ ను సంప్రదించండి అని అన్నారు.

## చెత్త దుర్గంధంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టండి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

(ప్రజాజ్యోతి )మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28

ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద రాత్రి వేళల్లో చెత్తను అక్రమంగా డంపింగ్ చేయడం వల్ల దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి అక్రమ డంపింగ్ జరుగుతున్న ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా హిల్ కౌంటింగ్ వాసులు రాత్రి వేళల్లో అక్రమ చెత్త డంపింగ్ తో దుర్గంధం వస్తుందని ఈ విషయాన్ని ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో అక్రమంగా చెత్త డంపింగ్ చేస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ ఎమ్మార్వో



ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ ఎస్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికిరణ్, ఆగం రాజు, బొర్ర దేవి చందు ముదిరాజ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమౌళి, మేనేజర్ సౌమ్య, ఎన్విరాన్మెంటల్ ఏఈ సూక్రుతా రెడ్డి, సర్వేయర్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు , పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులు, హిల్ కౌంటీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

- కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

(ప్రజా జ్యోతి) డిసెంబర్ 28 మేడ్చల్ జిల్లా ప్రతినిధి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన బాధితులకు గౌరవ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/-,ల సీఎం సహాయనిధి నుండి (CMRF) ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దుండిగల్ మున్సిపాలిటీ, 130, 125, 126డివిజన్ల లోని చెందిన వాసులు పి. సుజాత, వెంకమ్మ, క్రిష్ణ , షేక్ నూరిన్సా, శ్రీలత గార్లుకు 60,000రూ, నరేష్ గారికి 40,000, రూ లలిత గారికి 47,500/- CMRF-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ



ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి పనులు చిరకాలం నిలుచుంటాయి షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

- ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం శతాబ్ది టౌన్షిప్ యజమాని శ్రీనివాస్ రెడ్డి రూ. 11 లక్షల విరాళం

నందిగామ, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):

సమాజంలో చేసిన మంచి పనులే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన పునర్నిర్మాణానికి శతాబ్ది టౌన్షిప్ యజమాని శ్రీనివాస్ రెడ్డి భారీ విరాళం రూ. 11 లక్షలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శతాబ్ది టౌన్షిప్ యజమాని శ్రీనివాస్ రెడ్డికి శాలువా వేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. డబ్బు హోదా పేరు పలుకుబడి ఏవి వెంట రావని చేసిన సత్కార్యాలు మాత్రం ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతాయని ఎమ్మెల్యే అన్నారు. ఏ విషయమైనా మనకెందుకులే అంటే అక్కడే నిలిచిపోతామని ఒక అడుగు ఎవరో ఒకరు ముందుకు వేసి మంచి పనుల కోసం వస్తే సత్కార్యాలు సాధించవచ్చు అని అన్నారు. ఒక వ్యక్తికి పేరు పలుకుబడి పదవి గొప్ప పేరు తేవని ఆ పేరు పరుగుబడి హోదాతో చేసే గొప్ప పనులు పేరు తెస్తాయని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ ప్రాంత ప్రజల బిడ్డలు అత్యుత్తమంగా విద్యను అభ్యసించడానికి చేస్తున్న ప్రయత్నం ఇది అన్నారు. ఇలాంటి స్వార్థం లాభం ఆలోచించకుండా కళాశాల నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు ముందుకు వస్తున్న తరుణంలో వారికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి ఇలాంటివారు కోటర్ రూపాయలు సంపాదించినప్పటికీ అందులో కొంత ప్రజల కోసం సమాజం కోసం వెచ్చిస్తుండడం గొప్ప విషయమని మనస్ఫూర్తిగా



అభినందించారు. స్థానిక కళాశాల భవన నిర్మాణంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకొని ఈ కళాశాల గర్వంగా మనదేనని చాటి చెప్పేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఇలాంటి సత్కార్యాలు సాధిస్తున్న స్థానిక ఎమ్మెల్యేను శతాబ్ది టౌన్షిప్ యజమాని శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ జెడ్పిటిసి కందివనం సూర్యప్రకాష్, చెంది తిరుపతిరెడ్డి చెన్నయ్య, జమ్రుద్ ఖాన్, బాలరాజు గౌడ్, దంగు శ్రీనివాస్ యాదవ్, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, నడి కూడా యాదగిరి యాదవ్, మనపాటి ప్రదీప్ కుమార్, రమేష్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**– అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదానం చేసిన చేగు భద్రప్ప**

**– ఆంజనేయస్వామి దేవాలయ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన 6వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్**

**కొత్తూర్ , డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):**

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేంద్ర చార్య, అర్చకులు ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను 6వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్, ఎంసాని రమ నర్సింలు ఆధ్వర్యంలో భజన భక్త బృందం సభ్యులు భక్తుల సమక్షంలో ఆవిష్కరించి అందరికీ అందజేశారు. అదేవిధంగా ప్రముఖ కాంట్రాక్టర్ ఎన్నం గోపాల్ రెడ్డి దేవాలయంలో అన్నదానానికి పదివేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం షాద్నగర్ పట్టణానికి చెందిన చేగు



భద్రప్ప దేవాలయ ఆవరణలో అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయ స్వామికి, అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వన్నాడ ప్రకాష్ గౌడ్, న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎంసాని నరసింహులు, గూదే వసంతరావు, గూనెల్లి రమేష్, అశోక్ గౌడ్, బాల్ రెడ్డి, సికేరా రమేష్, అన్నారం రఘు గౌడ్, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"






**– మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ 2వ బ్యాచ్ శిక్షణ**

**– హాజరైన మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న**

**నందిగామ, డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు నైపుణ్యతను ఇస్తే మంచి అవకాశాలు యువతకు లభిస్తాయి అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరంలో మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ 2వ బ్యాచ్ శిక్షణ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్ కమిషనర్ వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ 2వ బ్యాచ్ కు శిక్షణ అందజేస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు. చదువుకున్న యువత ఉద్యోగాలు లేకుండా ఉండడానికి సదరు సంస్థ నిర్వాహకులు ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మార్గాలు ఉద్యోగాలు ఇస్తుండడం గొప్ప విషయం అని అభినందించారు. ఈ వెసులుబాటు గురించి గ్రామాల్లో తాము కూడా చదువుకున్న యువతీ యువకులకు సమాచారం తెలియజేస్తామని తద్వారా ఎంతోమంది ఈ ఉపాధి శిక్షణ పొంది లాభపడతారని సూచించారు. ప్రభుత్వ సహకారం కూడా ఈ సంస్థకు ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా ఒకప్పుడు పాలమూరుకు చెందిన కార్మికులు కనిపిస్తారని, సమస్యకు పరిష్కారం చూపేలా, ఉమ్మడి జిల్లాలో వేలాదిమందికి ఉపాధి కల్పించేలా పారిశ్రామికవేత్తలు ఉద్యోగ విప్లవానికి నాంది పలకారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వేలాది ఉద్యోగాలు మొదటి సంవత్సరంలోనే ఇచ్చామని అన్నారు. కొత్త పరిశ్రమల స్థాపన, ఉపాధి కేంద్రాల ఏర్పాటు ద్వారానే ఇది సాధ్యమన్నారు. ఇందుకు అను గుణంగా పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు యువతకు సహకారం అందించాలని కోరారు. కొత్తగా పరిశ్రమలు, పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకువచ్చామని చెప్పారు. ఇదేస్ఫూర్తితో ఈ ప్రాంతంలో పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి స్థానికులకు కూడా ఉపాధి అవకాశాలు లభించే విధంగా చూస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనేక సంస్థల ద్వారా యువతకు పలు రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నామని, నిరుద్యోగులు ఉద్యోగ అన్వేషణలో సమయం వృథా చేయకుండా, ప్రతికుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని చెప్పారు. మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ యువతకు ఇస్తున్న ఈ సదవకాశాన్ని ఉపయోగించు కోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

# ఓటమిని విలువైన పాఠంగా చూడాలి

**– కిమ్స్ హాస్పిటల్ కార్డియాలజిస్టు డాక్టర్ జీవాని**



**ముషీరాబాద్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

ఓటమిని విలువైన పాఠంగా చూడాలని కిమ్స్ హాస్పిటల్ సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జీవాని అన్నారు. ఈ మేరకు శనివారం మహిళా దక్షత సమితి విద్యాసంస్థల ఆధ్వర్యంలో గంగారాంలోని తమ ప్రాంగణంలో 'విజయం కోసం ప్రేరణ పొందండి' పేరుతో ఒక మోటివేషనల్ సెమినార్ నిర్వహించాయి. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డా.జీవాని హాజరై మాట్లాడు తూ థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి దిగ్గజాల నుంచి స్ఫూర్తి తీసుకోవాలన్నారు. ఓటమిని ఓటమిగా కాకుండా స్థితిస్థాపకత, సృజనాత్మకతలో విలువైన పాఠంగా చూడాలని విద్యార్థుల పిలుపునిచ్చారు. గౌరవ అతిథులుగా అసెంట్ కన్సల్టింగ్ అబ్రాడ్ స్టడీస్ ఫౌండర్, పార్టనర్ పూనం యార్లగడ్డ, సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్, ఫైనాన్షియల్ కన్సల్టెంట్ వివిఎస్.గణేష్, పారిశ్రామికవేత్త, దాత సతీష్ కుమార్ సంఘీ హాజరై ప్రసంగించిన ఈ కార్యక్రమంలో మహిళా దక్షత సమితి విద్యాసంస్థల అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఈ అతిథులకు సాదర స్వాగతం పలికారు.

# 'జాస్మిన్ భాసిన్'తో డాబర్ ఓడోనిల్ సరికొత్త క్యాంపెయిన్

**ముషీరాబాద్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**



డాబర్ ఇండియా లిమిటెడ్ యొక్క నెం.1 ఎయిర్ ఫ్రెషనింగ్ బ్రాండ్ ఒడోనిల్ కొత్త ప్రచారాన్ని ఆవిష్కరించిందని డాబర్ ఇండియా లిమిటెడ్, హోమ్‌కేర్ మార్కెటింగ్ హెడ్ వైభవ్ రాఠీ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ సినీ తార, టాప్ మోడల్ జాస్మిన్ భాసిన్ భాగమైనా ఈ ప్రచారం దాని ప్రసిద్ధ ఉత్పత్తి 10 సంవత్సరాల టీవీసీని పునఃసృష్టించి, కొత్త సంవత్సరంలో పాత ప్రచారానికి సంబంధించిన మధురమైన జ్ఞాపకాలను తిరిగి తీసుకువస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రకటనలో 'జాస్మిన్ భాసిన్' నటించి అలరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే

**కేశంపేట డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేశంపేట మండల కేంద్రం లోని పాపిరెడ్డి గూడ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ంటి సర్వే కార్య క్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభి సుందరయ్య (డిప్యూటీసర్పంచ్) సీనియర్ నాయకులు చేవెళ్ల నర్సింలు తాంద్ర కృష్ణారెడ్డి ఇంటింటి సర్వేలో పాల్గొని ఇంద్రమ్మ ఇండ్లకు అర్హులైన ప్రతి పేదవారికి తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తుందని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్ ఆమంచ బాలరాజు ఉత్తరాశిపల్లి యాదయ్య తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

## కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైలులో 12 కేజీల గంజాయి లభ్యం

-స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీస్ లు
-ఎక్సైజ్ పోలీసుల తనిఖీలతో జారుకున్న నిందితులు
-వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి



తాండూర్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి :-

భువనేశ్వర్ నుండి ముంబై వెళ్లే కోణార్క్ ఎక్స్ప్రెస్ రైల్లో గుర్తుతెలియని వ్యక్తులు తరలిస్తుండగా రైల్లో నిల్వ ఉంచిన 12 కేజీల గంజాయిని తాండూర్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోణార్క్ ఎక్స్ప్రెస్ రైల్లో గుర్తు తెలియని వ్యక్తులు గంజాయి తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి విజయభాస్కర్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలతో తనిఖీ చేయగా అందులో ఆరు ప్యాకెట్ల గంజాయి ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. ఆరు ప్యాకెట్లలో ఒక్కో ప్యాకెట్ కు రెండు కిలోల చొప్పున 12 కేజీల గంజాయి ఉన్నట్లు చెప్పారు. తాండూర్ ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుల కోసం చుట్టుపక్కల పరిశీలించిన ఎవరు కనిపించక పోవడంతో 12 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని తాండూరు ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి తరలించామని చెప్పారు. ఈ సమయం లో డిటిఎఫ్ సీఐ శ్రీనివాస్, వీరంజనేయులు తాండూర్ సీఐ బాలగం గాధర్, పలువురు ఎక్సైజ్ శాఖ పోలీసులు ఉన్నారు.

## రాయితీపై మొక్కజొన్న విత్తనాలు పంపిణీ



జగదేవపూర్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)

జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో రాయితీ పై మండలంలోని రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ మరియు మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు ప్రారంభించారు . ఈ సందర్భంగా ఏ. డి ఏ అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ మండలంలో పత్తి సాగు చేసిన రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందని, అలాంటి వారికి జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో భాగంగా బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ.1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు. దీనికి గాను రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ట్రేడర్స్ , జగదేవపూర్ నందు నాన్ సబ్సిడీ డబ్బులు రూ. 875 చెల్లించి రాయితీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు భాను ప్రకాష్, కిరణ్, కృష్ణమూర్తి మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ సమస్య లు త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- కలెక్టరేట్లో జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం
- సంక్షేమ వసతి గృహాలలో నూతన మెనూ ను తప్పకుండా పాటించాలి
- మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందేలా చూడాల్సిన బాధ్యత ఆయా శాఖల సంక్షేమ సంక్షేమ అధికారులదే




సంగారెడ్డి ,డిసెంబర్ 28 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ఎస్సీ ఎస్టీల సమస్యలు అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో వివిధ కోర్టులలో పెండింగ్లో ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం కోసం పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కోర్టు కేసులు, రెవెన్యూ కేసులు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల పరిస్థితులు, సీనియర్ సిటిజన్ సమస్యలు వంటి పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీ ఎస్టీల కేసుల విచారణను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి నెలా ఆయా మండలాల లోని ఒక గ్రామంలో రెవెన్యూ, పోలీసు అధికారులు సివిల్ రైట్స్ డే, ను గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సీనియర్ సిటిజన్ల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతులకు పారితోషకం వెంటనే అందించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. లేబర్ యాక్ట్ అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వసతి గృహాలలో కొత్త మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదో లేదో డివిజన్ జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పరిశీలించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ హాస్టల్ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలలో ఎక్కడైనా సమస్య ఉంటే వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు మెరుగు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహార లోపం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నూతన మెనూ ప్రకారం ప్రతిరోజు వంటలు వండి విద్యార్థులకు అందించాలన్నారు. హాస్టల్ వార్డెన్ల కొరత రాకుండా, నియామకాలలో జిల్లాలోని అన్ని డివిజన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలనిపోలీసు రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ నెలసరి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డిడి సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలు త్వరితగతినపరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, డిసెంబర్ 28 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-

జిల్లాలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారితో సమగ్రంగా చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు,దివ్యాంగుల సంఘాలు ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడారు. దివ్యాంగులకు ప్రతినెల మొదటి శనివారం ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. సదరన్ సమస్యలపై అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ కొరకు, రెన్యూవల్ కొరకు సంబంధిత దివ్యాంగులకు ఫోన్ చేసి సమాచారం అందించాలని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులకు సూచించారు. సదరం క్యాంపులో స్లాట్ బుకింగ్ కోసం మొబైల్ యాప్ లో సిటిజన్స్ స్లాట్ బుకింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నెలలో రెండుసార్లు సదరం స్లాట్ బుకింగ్, నిర్వహిం చాలన్నారు. వెయిటింగ్ ఇబ్బందులను తొలగించే చర్యలు అధికారులు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఏ అధికారులు సమన్వయంతో దివ్యాంగులకు ఇబ్బందులు దళిత కుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. శనివారం,సోమవారం ప్రజావాణి కి వచ్చే దివ్యాంగుల కొరకు వీల్ చైర్లు ఏర్పాటు చేయాలి, బ్యాటరీ ఆటో ట్రాలీ ని కూడా ఏర్పాటు చేయాలి సంక్షేమ శాఖ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి డబ్ల్యు ఓ, లలిత కుమారి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు అడివయ్య, బసవరాజ్, జుబేదా, ప్రవీణ్ కుమార్ ,జ్ఞానేశ్వర్, నర్సింలు ,సునీల్ ,మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# చికెన్, మటన్ వ్యర్థాల సేకరణ వేలం పాటకు మంచి స్పందన

- రూ 12 లక్షల 55 వేలకు దక్కించుకున్న అఫ్జల్
- రికార్డు స్థాయిలో ఆధాయం సమకూరిందని హర్షం వ్యక్తం చేసిన చైర్ పర్సన్,కమిషనర్
- వేలం పాటలో దక్కించుకున్న వ్యక్తి వారం రోజుల్లో డబ్బులు చెల్లించాలని షరతులు

తాండూర్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :

వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయంలో చికెన్, మటన్, మాంసాల వ్యర్థాల సేకరణ కోసం నిర్వహించిన బహిరంగ వేలం పాటకు మంచి స్పందన వచ్చిందని మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, కమిషనర్ విక్రమ్ సింహారెడ్డిలు పేర్కొన్నారు. శనివారం రోజు తాండూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ స్వప్న, కమీషనర్ విక్రమ్ సింహా రెడ్డిల సమక్షంలో నిర్వహించిన చికెన్, మటన్ వ్యర్థాల సేకరణ వేలం పాటలో రూ 12 లక్షల 55 వేలకు అఫ్జల్ అనే వ్యాపరి తగ్గించుకున్నట్లు చెప్పారు. నిర్వహించారు. ఈ వేలం పాటలో తాండూరు ప్రాంతానికి చెందిన బిర్యర్ రఘు, ఎజాజ్, హైమద్, అఫ్జల్ అనే వ్యక్తులు పాల్గొనగా ఇందులో అఫ్జల్ అనే వ్యక్తి రూ.12లక్షల 55వేలు అధికంగా వేలం పాడి దక్కించుకున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ స్వప్న , కమీషనర్ విక్రమ్ సింహారెడ్డిలు మాట్లాడుతూ వ్యర్థాల సేకరణకు నిర్వహించిన వేలం పాటలో రూ. 12లక్షల 55 వేలు ఆదాయం మున్సిపల్ కి రావడం కూడా రికార్డు అని హర్షం వ్యక్తం చేశారు. వేలం పాటలో మాంసపు వ్యర్థాల సేకరణ టెండర్ ను దక్కించుకున్న వ్యక్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఏఆర్ ఫిష్ ప్రొడక్ట్ ద్వారా ఏజెన్సీని అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా వేలం పాటలో అత్యధికంగా



12 లక్షల 55 వేలతో దక్కించుకున్న వ్యక్తి మొత్తం నగదును మున్సిపల్ శాఖకు చెల్లించేందుకు వారం రోజుల గడువు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒకవేళ డబ్బులు సకాలంలో చెల్లించకపోతే వేలం పాట డబ్బులకు సమానంగా తగిన స్థిరాస్తిని జప్తు చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సకాలంలో డబ్బులు చెల్లించకుంటే రెండో స్థానంలో అత్యధికంగ వేలం పాడిన వ్యక్తికి షరతులతో ఏజెన్సీని అప్పగించడం జరగుతుందని వివరించారు. గతంలో కూడా నిర్వహించిన వేలం పాటలో రాష్ట్ర స్థాయిలోనే చారిత్రాత్మకంగా రూ. 30లక్షల వరకు వేలం దక్కించున్న వ్యక్తి మోసం చేశాడని హెచ్చరించారు. అప్పట్లో వేలం పాడిన మొదటి, రెండో స్థానం వ్యక్తులు కూడ డబ్బులు చెల్లించక పోవడంతో మళ్లీ వేలం పాట నిర్వహించడం జరిగిందని చెప్పారు. తాజాగా తాండూరు మున్సిపాలిటీకి రూ.12 లక్షల 55వేల ఆధాయం రావడం కూడా మున్సిపల్లో శాఖ చరిత్రలోనే రికార్డు నమోదయ్యిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, సంగీత ఠాకూర్, వెంకన్న గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పి ఆర్ టి యు పాపన్నపేట మండల శాఖ ఆర్థిక చేయూత



మెదక్( ప్రజాజ్యోతి )

గత 19 రోజులుగా న్యాయమైన హక్కుల కోసం సమ్మె చేస్తున్న ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పి ఆర్ టి యు పాపన్నపేట మండల శాఖ సంఘీభావం తెలుపి వారికి మౌలిక అవసరాల నిమిత్తం 18వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించింది .ఈ సందర్భంగా మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు రాజు, సురేష్ మాట్లాడుతూ న్యాయమైన వారి డిమాండ్లు వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింప జేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా విద్యాశాఖలో భాగమై చాలీ చాలని వేతనంతో ఇన్నాళ్లు పని చేశారని పెరిగిన నిత్యవసర ధరలు దృష్టిలో ఉంచుకొని వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని,ఉన్నత పాఠశాలల్లో నుండి మహిళా ఉపాధ్యాయినిలకు నియామక ఉత్తర్వులు వెంటనే నిలిపి వేయాలని మరియు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు వారిని రెగ్యులరైజ్ చేస్తూ సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పత్రికా సంపాదకులు వెంకటరామిరెడ్డి, కృష్ణమూర్తి , అంజనా చారి, భవాని ప్రసాద్, నర్సింలు,మహేష్ కుమార్ , సతీష్ గౌడ్, నింగప్ప, వెంకటరమణ, జనార్దన్ ,విక్రాంత్, తాళ్ల శ్రీనివాస్, దేవయ్య, రాఘవేందర్ ,సిద్దేశ్వర్, పవన్ కుమార్, సిద్ధిరా ములు, స్వామి, ప్రవీణ్ కుమార్, నాగేశ్వరరావు ,సంతోష్ కుమార్ ,అన పోతారెడ్డి ,సంపత్ కుమారి ,శ్యామల, సుబ్బమ్మ ,మధుసూదన్ ,మరియు పిఆర్టియు పాపన్నపేట మండల బాధ్యులు పాల్గొన్నారు.

# సమయ పాలన ఏదీ ప్రభుత్వ కార్యాలయాల్లో పాటించని అధికారులు

- ఫీల్డ్ లో ఉండరు, కార్యాలయాల్లో కనిపించారు
- స్థానికంగా ఉండని అధికారులు

జగదేవపూర్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):

ఉదయం 10 గంటల దాటిన ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు సమయపాలన పాటించడం లేదు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో చూసిన అధికారులు లేకుండా పోతున్నారు. కొన్ని కార్యాలయాలో అధికారులు స్థానికంగా ఉండాల్సిన ఉన్న పట్టణాల నుండి రావడం జరుగుతుంది. దీంతో మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన కనుమరుగవుతుంది. శనివారం మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు అధికారులు సమయపాలన పాటించలేదు. ఉదయం 10:30 దాటిన తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్, తప్ప మిగతా ఏ అధికారి కూడా హాజరు కాలేదు. కిందిస్థాయి రికార్డు జూనియర్ అసిస్టెంట్లు కూడా సమయపాలన పాటించడం లేదు. తహసిల్దార్, ఆర్ ఐ పని నిమిత్తం జిల్లా కలెక్టరేట్ కు వెళ్లడం జరిగిందని తెలిపారు. మిగతా సిబ్బంది అంతా 11 గంటలైనా కార్యాలయానికి రాలేకపోయారు. దీంతో వివిధ పనులకు నిమిత్తం వచ్చిన ప్రజలు అధికారులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఈజీఎస్ కార్యాలయంలో 11 గంటలైన సిబ్బంది కార్యాలయానికి రాలేదు. కంప్యూటర్ ఆపరేటర్ తప్ప మిగతా సిబ్బంది అంత కార్యాలయానికి రాలేక సమయపాలన పాటించడం లేదని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. టెక్నికల్ అసిస్టెంట్లు గ్రామాల్లో వెళ్ళినట్టు ఎంపీడీవో యాదగిరి తెలుపగా ఏపీఎం మాత్రం సమయం పాలన పాటించలేదని ఆరోపణలు ఉన్నాయి. మిగతా సిబ్బంది కొంతమంది సెలవులు ఉండగా



ఒకరిద్దరు సమయపాలన పాటించడం లేదు. అలాగే ప్రాథమిక కేంద్రంలో డాక్టర్ 11 గంటలైన హాస్పిటల్ కు రాలేదు. జగదేవపూర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు సమయపాలనకు రాకపోవడం వల్ల అటెండర్ పశువైద్య కేంద్రానికి తీసుకొచ్చిన దూడలకు చికిత్స నిర్వహించారు. ఐకెపి కార్యాలయంలో కూడా అధికారులు సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. కొంతమంది పట్టణాల నుండి రావడం వల్ల 10:30 11:00 దాటిన తర్వాత కార్యాలయాలకు హాజరు అవుతున్నారు. స్థానికంగా ఉండాల్సిన సిబ్బంది కూడా స్థానికంగా ఉండడం లేదు. దీంతో వివిధ పనుల నిమిత్తం ప్రజలు కార్యాలయాలకు వచ్చి అధికారుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి దాపురించింది.ఓ వైపు జిల్లా స్థాయి ఉన్నత అధికారులు మండల అధికారులు స్థానిక నుండి ప్రజలకు అందించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఇక్కడ అధికారులు మాత్రం జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలను బేఖాతర్ చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి మండల అధికారులు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# యూనియన్ విభాగం ఎలక్షన్ లో భారీ మెజారిటీతో గెలుపొందిన ఐ ఎన్ టి యు సి డాక్టర్ సంజీవరెడ్డి



మనోహరాబాద్, డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి )

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డి పల్లి గ్రామంలో ఉన్నటువంటి వి ఎస్ టి కంపెనీలో కార్మికుల యూనియన్ విభాగం ఎలక్షన్లలో భారీ మెజారిటీతో గెలుపొందిన సంజీవరెడ్డి ఈరోజు వి ఎస్ టి కంపెనీలో జరిగిన కార్మికుల యూనియన్ ఎలక్షన్లో భారీ మెజారిటీతో గెలుపొందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంజీవ రెడ్డి రెడ్డి తెలిపారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మూడు యూనియన్ల ఆధ్వర్యంలో జరిగినటువంటి యూనియన్ ఎలక్షన్ లో నన్ను భారీ మెజారిటీ తో గెలిపించిన కార్మిక సోదరుల అందరికీ నా యొక్క హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను...

# ముగ్గురు పిల్లల నిబంధన తొలగించాలి

జగదేవపూర్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి)

ముగ్గురు పిల్లల నిబంధన తొలగించాలని కోరుతూ గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దాసు, నర్సింలు శనివారం మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందించారు.అలాగే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని నిబంధన తెలంగాణలో అమలు చేయడం సరికాదని ప్రజా సేవ చేయాలనుకునే నేతలకు ముగ్గురు పిల్లల నిబంధన అడ్డుగా ఉందని వారి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సీతక్క స్పందించి సీఎం దృష్టి తీసుకు పోతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే తీన్మార్ మల్లన్న కూడా సీఎం దృష్టి తీసుకు పోతానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిజెఆర్

**– మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద పి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు తెలిపిన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారు.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి... అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజిఆర్ అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వారి సేవలను గుర్తు చేసుకున్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఎం రాము గౌడ్, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి, ముత్యం రెడ్డి, పరశురాముల గౌడ్, కుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్, కోటీశ్వరరావు, సదానంద్, రాహుల్, విజయ్ గౌడ్, సురేష్, వెంకట్ రెడ్డి, మురళి, నియోజక వర్గం ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివిఎం బాక్స్ క్రికెట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి )

కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని కూన కృష్ణా మహాలక్ష్మి నగర్, మెట్కాన్ గూడలో వివిఎం బాక్స్ క్రికెట్ ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్ .. అనంతరం అక్కడున్న యువకులతో మాట్లాడుతూ క్రీడల వల్ల యువకుల శరీరానికి వ్యాయామం జరుగుతుంది.. కాబట్టి ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చి రెడ్డి, నిర్వాహకులు వెంకటేష్, యాదయ్య మరియు ఆంజనేయులు, శ్రీనివాస్, నాగరాజు, శ్రీధర్, రఘుపతి రెడ్డి, రాధా కృష్ణ, ధనిష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## భూమిలేని,ఎకరం లోపు భూమున్న కుటుంబాలకు 12 వేల ఆర్థిక పథకాన్ని వర్థింప చేయాలి

**– గజ్వేల్ఆర్ డి ఓ కి వినతి పత్రం అందజేసిన**

**– దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**




రాయపోల్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి

ఏడాదికి 12 వేల ఆర్థిక సహాయం అందించే పథకాన్ని భూమిలేని,ఏకరంలోపు భూమున్న కుటుంబాలకు వర్థింపచేసే విధంగా మార్గదర్శకాలు రూపొందించాలని శనివారం నాడు గజ్వేల్ ఆర్ డి ఓ చంద్రకళ గారికి వినతి పత్రం ద్వారా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి వేణులు ప్రభుత్వాన్ని కొరారు. ఈ సందర్బంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ ఈ పథకాన్ని ఉపాధి హమీలో 100 రొజులు పూర్తి చేసిన వారికె పరిమితం చేయకుండా భూమిలేని కుటుంబాలకు, అసంఘటిత కార్మకులకు, పట్టణ, గృహ కార్మికులకు వర్థింప చేసే విధంగా విదివిధానాలు ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తిసుకొవాలన్నారు.ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టుగా 100 రొజులు పూర్తిచేసిన వారికే ఇస్తే ఒక కొటి పది లక్షల ఉపాధి కూలీలకుగాను ఈ సంవత్సరం 100 పూర్తిచేసిన కుటుంబాలు కేవలం 34,380 కుటుంబాలు మాత్రమే గనుక మిగిత కూలీలందరు నష్టపాయో ప్రమాదమున్నదన్నారు. పట్టణ ప్రాంతాలలో, మున్సిపాలిటి పరిధి గ్రామాలలో ఉపాధి పనులులేవు, మల్లన్న సాగర్, కొండపొశమ్మ సాగర్ ముంపు గ్రామాలలో ఉపాధి పనుల ఊసే లేదు గనుక 100 రొజుల పనులు ప్రామాణికంగా కాకుండా ఇళ్ళులేని పెదలు,భూమిలేని పెదలు, రెక్కల కష్టం మిద పనిచేసే అసంఘటిత కార్మికులకు వర్థించే విధంగా ప్రభుత్వం విదివిధానాలు రూపొందించి పెదల కుటుంబాలలో మార్పు తిసుకరావాలని కొరారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి

**– జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**– జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలు గుర్తించి ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలి**

**– రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష**



సంగారెడ్డి, డిసెంబర్ 28 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసు ,ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ శాఖ ల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశ మందిరం లో, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ తీసుకోవలసిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఆర్ అండ్ బి, స్థానిక సంస్థల అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమని పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాలు జరగకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలుచేపట్టాలన్నారు. సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నేషనల్ హైవే 16 ఎక్స్టెన్షన్ పనులు జరుగుతుండటంతో,ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.రోడ్డుకి ఇరువైపులా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం ప్రమాదాల ప్రధాన కారణమని, ఈ సమస్యకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల తీవ్రగాయాల నుంచి రక్షణ పొందవచ్చని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రమాద ప్రదేశాల్లో రుంబుల్ స్ట్రిప్స్, సూచిక బోర్డులు వంటి రహదారి భద్రతా సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు.రహదారి పక్కన ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించడంతో పాటు, ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. స్కూల్ విద్యార్థులు, వాహనదారులు, వ్యాపారులు, కర్మాగార సిబ్బందికి రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగితే సమయానికి అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలని, 108 సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు.ప్రమాద సమయంలో స్పందనలో ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, ఆసుపత్రికి ఎలా చేర్చాలి వంటి అంశాలపై డిఎం అండ్ హెచ్ ఓ ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలోని నేషనల్ హైవే రహదారులను శుభ్రంగా ఉంచాలని, చెత్తను రహదారుల పక్కన వేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి, ఈ ఈ రాంబాబు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు,పంచాయతీరాజ్ అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

కేశంపేట డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సి ఐ టి యు సి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరాల రామచంద్రయ్య డిమాండ్ చేశారు టోకెన్ సమ్మె రెండవ రోజు కేశంపేట మండల కేంద్రంలో ని ఎంపీడీవో కార్యాలయం ఆవరణం లో నిర్వహించిన సమ్మె కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికులు ఎట్టి చాకిరి చేస్తున్నారని అయినా వారి కష్టాన్ని ప్రభుత్వం గుర్తిస్తా లేదని అన్నారు ఈనెల 19 తారీఖు నాడు తెలంగాణ గ్రామ పంచాయతీ రాజ్ కమిషనర్ కు కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశామని ఆయన తెలిపారు అదేవిధంగా కార్మికులకు 51 వ జీవోను సవరించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ కేటాయించాలని గ్రీన్ చనల్ ద్వారా వేతనాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు రవి పద్మ పారేశం బుచ్చమయ్య రవి జంగయ్య మల్లేష్ రాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# దరువు అంజన్నకు ఘన సత్కారం విశ్వకర్మ హక్కుల సాధనకై ఉద్యమిస్తాలి

- దరువు అంజన్న,విశ్వకర్మ కుటుంబంలో జన్మించిన దరువు అంజన్న మా జాతి రత్నం : కౌలే జగన్నాతం
- విశ్వకర్మ సంఘాలన్నీ ఐక్యం కావాలి : మురళి, విశ్వనాధులు రమేష్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి )**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి, ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన ఘనత మా విశ్వకర్మ జాతిరత్నం దరువు అంజన్నకు దక్కుతుందని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం అన్నారు, అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ వార్షి కోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారుడు దరువు అంజన్నను ఘనంగా సత్కరించరు, సందర్భంగా కౌలె జగన్నాథం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విశ్వకర్మల హక్కుల సాధనకై ఎన్ని పోరాటాలు చేసినా విశ్వకర్మ బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్ని ప్రభుత్వాలు మారినా విశ్వకర్మ జీవితాల్లో మార్పు రాలేదని వ్యక్తం చేశారు. సంఘ కోశాధికారి మురళి మాట్లాడుతూ ఈ కార్పోరేట్ ప్రపంచంలో విశ్వకర్మలు అణిచివేతకు గురయ్యారని ఇకనైనా వారి జీవితాల్లో మార్పు రావాలని కోరు కుంటున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులు విశ్వనాధుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విశ్వకర్మల మనుగడకై ముందుకు రావాలని కోరారు. ప్రజా ఉద్యమ కళాకారుడు దరువు అంజన్న మాట్లాడుతూ, 10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో విశ్వకర్మలకు చిల్లి గవ్వ కూడా దక్కలేదని, విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మొండి చేయి చూపించారని దుయ్యబట్టారు, ఇతర కులస్తులకు కుల సంఘ భవనాలు నిర్మించి ఉప్పల్ భగాయతులో విశ్వకర్మలకు మాత్రం భవనం నిర్మించలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విశ్వకర్మ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి నిధులు కేటాయించి విశ్వకర్మలకు న్యాయం చేయాలని కోరారు. నేడు జరుగుతున్న పరిణామాలలో మార్పు రావాలంటే విశ్వకర్మ యువత ముందుకు వచ్చి పోరాడాలని విశ్వకర్మ యువకులకు పిలుపునిచ్చారు, మహాసభ మహిళా విభాగం నాయకురాలు మంజులా మాట్లాడుతూ నేటి ఉద్యమంలో మహిళల సైతం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ జాతీయ నాయకులు, జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

# జిన్గుర్తి తపాల శాఖ బిపిఎం మృతిపై పలు అనుమానాలు

- రైలు పట్టాలపై పడిఉన్న మృతదేహం
- కేసు నమోదు చేసిన రైల్వే శాఖ పోలీసులు

**తాండూరు డిసెంబర్ 28 ప్రజా జ్యోతి :**

తాండూర్ మండలం జిన్గుర్తి గ్రామంలోని తపాలా శాఖలో విధులు నిర్వహిస్తున్న బీపీఎం అంజలీయ అనుమాస్పద స్థితిలో రైలు పట్టాలపై మృతి చెందాడని తాండూర్ రైల్వే పోలీస్ లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన శనివారం తాండూరు రైల్వే స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు మండలం జిన్గుర్తి గ్రామానికి చెందిన అంజిలయ్య(52) స్థానిక తపాలా శాఖలో పోస్టుమ్యాన్ గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజు గ్రామానికి చెందిన వృద్ధులు, వికలాంగులకు వితంతువు మహిళలకు ఫించన్ల పంపిణీకి సంబంధించిన డబ్బులను డ్రా చేసి, సెల్ ఫోన్ కూడా ఇంట్లో పెట్టి బయటకు వెళ్లాడని కుటుంబీకులు స్థానికులు చెప్పారు. బయటకు వెళ్లిన వ్యక్తి రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదని చెప్పారు . ఇదిలా ఉండగా తాండూర్ మండలంలోని నారాయణపూర్ రైల్వే గేటు వద్ద మృతదేహాన్ని గమనించిన స్థానికులు తాండూరు రైల్వే పోలీసులకు సమాచారం అందించారని చెప్పారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా జిన్గుర్తికి చెందిన తపాలా శాఖ ఉద్యోగి అంజిలయ్యగా గుర్తించారు. మృతదెహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తాండూరు లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే అంజిలయ్య మృతిపై కుటుంభీకులు అనుమానాలను వ్యక్తం చేశారు.



అంజిలయ్యపై ఎవరో బెదిరింపులకు పాల్పడినట్లు కుటుంభీకులు ఆరోపించారు. మరణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మృతుడు అంజిలయ్య భార్య సుశీలమ్మ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు.

# ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**పరిగి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిగి నియోజకవర్గంలో ముమ్మరంగా కొనసాగుతుంది. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ కమిటీ సభ్యులు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రామకృష్ణారెడ్డి పరిగి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు టీచర్స్ కాలనీ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్లు అందించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన సర్వేను ప్రతి వార్డులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిశ్చందర్, బాల్ రాజు,



రజిత రెడ్డి, పావని, మున్సిపల్ 4వ వార్డ్ ఇంచార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్లుగా గోవర్ధన్, తనుజా



**ముషీరాబాద్ , డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన భారత నంబర్ వన్ సెయిలర్ గోవర్ధన్ పల్లారా సబ్ జూనియర్ విభాగంలో విజేతగా నిలిచాడు. భారత రెండో ర్యాంకర్ దీక్షిత కొమరవెల్లి రన్నరప్‌గా నిలిచింది. సబ్ జూనియర్ బాలికల విభాగంలో హైదరాబాద్ సెయిలర్ తనుజా కామేశ్వర్ ట్రోఫీ గెలిలిచింది. మొత్తం తొమ్మిది రేసుల్లో గోవర్ధన్ 25 పాయింట్లతో అగ్రస్థానం సాధించాడు. చివరి రేసుకు ముందు అతను ఓవరాల్‌గా రెండవ స్థానంలో నిలిచాడు. ఆఖరి రేసులో గోవర్ధన్, దీక్షిత మధ్య హోరాహోరీ పోటీ నిలిచింది. ఒక దశలో నాలుగో స్థానానికి పడిపోయిన గోవర్ధన్ చివరి లెగ్‌లో అద్భుతంగా పుంజుకొని తిరిగి అగ్రస్థానానికి వచ్చాడు. ఆఖరి రేసులో రెండు నుంచి 14వ స్థానానికి పడిపోయినా ఓవరాల్‌గా 27 పాయింట్లతో ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. దాంతో గోవర్ధన్ రాష్ట్ర సబ్ జూనియర్ చాంపియన్‌గా, దీక్షిత రన్నరప్‌గా నిలిచారు.

# శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో నూతన గదుల భూమి పూజ



**పరిగి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**

పరిగి పట్టణము లోని స్థానిక శ్రీ సరస్వతీ శిశుమందిర్లో శనివారం నూతన గదుల భూమి పూజాను ఉపాధ్యాక్షులు రాచూరి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించారు.పాఠశాల అవసరాల దృష్టా 2025-26 నూతన ఆరు గదుల నిర్మాణం జరుగుతుందని కే. మల్లేష్ ప్రధానాచార్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబంధకారిణి సభ్యులు ఆలూరి వెంకటేశం, ఆర్. వెంకట్రాములు, గిరిమోని గోపాల్, పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షులు ముకుంద నాగేష్, పరిగి ఖండ సంఘచాలక్ బ్రహ్మయ్య, శ్రీ పి. బాస్కర యోగి, పూర్వ విద్యార్థులు ఆచార్య - మాతాజీలు,విద్యార్థిని విద్యార్థులు, పోషకులు,హితైషులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



గజ్వేల్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని కిరాణా అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఆర్యవైశ్య మహాసభ సమావేశం గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించి, ఆర్యవైశ్య మహాసభ బాధ్యులకు నియామక పత్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్, కాసం నవీన్ మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ ఆర్యవైశ్యులకు అండగా ఉంటుందని, ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి మన హక్కుల సాధన కోసం పోరాడాలని, నూతనంగా నియామకమైన ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య మహాసభ యూత్ విభాగం, మహిళా విభాగం, ఆర్యవైశ్య నాయకులు సిద్ది బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, మరుమాముల ఓంకార్, అయిత సత్యనారాయణ, జగ్గయ్య గారి శేఖర్, గంగిశెట్టి నాగమణి వెంకటేశం, జిల్లా నాయకులు మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామలింగేశ్వరాలయ వార్షికోత్సవం



చేర్యాల ప్రజాజ్యోతి :

చేర్యాల మండలం తాడూరి గ్రామంలో శ్రీ భవాని రామ లింగేశ్వరాలయ 20వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జనగామఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వినతిపత్రం అందజేత



సిద్దిపేట ప్రజాజ్యోతి :

ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న కొంతమంది వివరాలు లేవని వారిని తిరిగి లిస్ట్ లో చేర్చాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ కు కాంగ్రెస్ నాయకులు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అర్షద్ మాట్లాడుతూ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కమిషనర్ స్పందించారని అందరికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారన్నారు

# సబ్సిడీ మొక్కజొన్న విత్తనాలు పంపిణీ

మర్కుక్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి )

జాతీయ ఆహార భద్రత మిషన్ – మొక్కజొన్న పథకంలో రాయితీ పై మండలంలోని రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి రాధిక మరియు ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక మాట్లాడుతూ మండలంలో పత్తి సాగు చేసిన రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందని, అలాంటి వారికి జాతీయ ఆహార భద్రత మిషన్ – మొక్కజొన్న పథకంలో భాగంగా బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ.1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు.దీనికి గాను రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ఫర్టిలైజర్స్, గణేష్పల్లి నందు నాన్ సబ్సిడీ డబ్బులు రూ. 875 చెల్లించి రాయితీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు పొందగలరని అన్నారు. మర్కుక్ మండలానికి 200 ప్యాకెట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్, ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి వసంతరావు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు విష్ణు యాదవ్, రజినికాంత్ గౌడ్, మీనాక్షి మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎండాకాలం లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

**– విద్యుత్ అధికారుల సమీక్ష లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

సిద్దిపేట ప్రజాజ్యోతి :

ఎస్ ఈ కార్యాలయం లో విద్యుత్ అధికారులతో సమీక్షా నిర్వహించారు.మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా నియోజకవర్గం లో ట్రాన్సర్మర్స్ ల కోసం రైతు లు ఇబ్బంది పడుతున్నారని, గత పదేళ్లలో ట్రాన్స్ఫార్మర్స్ గురించి దరఖాస్తు పెట్టిన దాఖల లేదని చెప్పారు.. నియోజకవర్గం లో 100 నుండి 200 వరకు దరఖాస్తు లు వచ్చాయని, విఠలపూర్ లో 30 వరకు, రాంపూర్ గ్రామం లో 15 వరకు ఇలా అన్ని గ్రామాల నుండి ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ఉన్నాయని. వేంటనే సమస్య పరిష్కారం అయ్యేల చర్యలు తీసుకోవాలి అధికారులను కోరారు. నియోజకవర్గం లో రంగనాయకసాగర్ ద్వారా నీళ్ళు పుష్కలంగా ఉన్నాయని వచ్చే ఎండాకాలం కు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలన్నారు.సబ్ స్టేషన్ లో ఇబ్బందులు రాకుండ. ఇంకా ఎక్కడైనా అవసరమగు సబ్ స్టేషన్ లకి ప్రతి పాదనలు పంపాలన్నారు..



విద్యుత్ పోల్స్, స్ట్రీట్ లైట్స్ ఎక్కడ అవసరం ఉన్న అధికారులు వెంటనే స్పందించాలని చెప్పారు.. గృహ జ్యోతి దరఖాస్తు లు ఇవ్వని వారికి మళ్ళీ వారికి అవకాశం ఇవ్వాలని చెప్పారు.. ప్రజలకు, రైతులకు ఎప్పటికప్పుడు విద్యుత్ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు ట్రాన్సర్మర్స్ ఇబ్బంది ని వేంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం లో రజకులకు, నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంట్ ఇచ్చామని ఎప్పటికప్పుడు మనిటరింగ్ చేయాలని సూచించారు

# శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం కార్యక్రమం





పరిగి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో ని శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో హోమం నిర్వహించిన అనంతరం అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం చేయడం చాలా ఆనందంగా ఉందని తండాలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందని తండాలో ప్రతి ఒక్కరు ఆరోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆంజనేయస్వామి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లాల్ సింగ్ తండా యూత్ అసోసియేషన్ విద్యార్థులు యువకులు అందరి సహకారంతో పూజా కార్యక్రమం చాలా ఘనంగా జరిగిందని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీబాయి, మాజీ ఉపసర్పంచ్ హూనిబాయి, రవి నాయక్, గోపాల్ నాయక్, శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, నిల్య నాయక్, వచ్యా నాయక్, శ్రీను నాయక్, తులసి రామ్ నాయక్, రవి నాయక్, శ్రీను ,రాహుల్ ,అంబర్ సింగ్ నాయక్, గురు శ్రీను బ్రిక్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, వార్డు సభ్యులు, తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శనీశ్వరుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**- శనీశ్వరుని దయ వల్లనే వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొందుతున్నాను.**

**మొమిన్ పేట డిసెంబర్ 28. (ప్రజా జ్యోతి)**

మోమినిపేట మండల పరిధిలోని ఎంకతల గ్రామంలో వెలిసిన శనీశ్వరునికి శని త్రయోదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు తైలాభిషేకాలు నిర్వహించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనీశ్వరుని దయ వల్లనే చేవెళ్ల నుండి ప్రతిసారి ఎమ్మెల్యేగా గెలుపొందుతున్నానని. అందుకే నేను శని అమావాస్యకు శని త్రయోదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు తైలాభిషేకాలు నిర్వహించి శనీశ్వరునికి కృపకు పాత్రుని నవ్వుతున్నానని ఆయన అన్నారు. శని త్రయోదశి పురస్కరించుకొని దేవాలయంలో కర్ణాటక రాష్ట్ర ప్రధాని ప్రచారం గ్రామానికి చెందిన కస్తూరి రాంరెడ్డి తనయులు కస్తూరి వెంకట్ రెడ్డి కస్తూరి గోపాల్ రెడ్డి కస్తూరి శ్రీనివాసరెడ్డిలు శనేశ్వరుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు శనేశ్వరునికి అన్న ప్రసాదవితరణ కార్యక్రమంలో పాల్గొంటామని మా కుటుంబ సభ్యులందరికీ చాలా సంతోష దాయకంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. మార్గశిర మాసంలో చివరి నెలలో శని త్రయోదశి సందర్భంగా వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు తైలాభిషేకాలు నిర్వహించి



తమ మొక్కులు తీర్చుకున్నారు శనేశ్వరుని కృప ఉంటే అన్ని పనులు సక్రమంగా జరుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ప్రత్యేక పూజ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ డిఎస్పి హనుమంతురావు శ్రీనివాస్ రెడ్డి. నవాబుపేట మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి శనీశ్వరుని కృపకు పాత్రులు అయ్యారు మోమిన్పేట్ మండల్ నుండి ప్రతి గ్రామాలలో నుండి అనేక జనాలు వచ్చి వాళ్లని మొక్కులు చెల్లించుకున్నారు వేరే వేరే ప్రాంతాల నుండి వచ్చి ఆయన ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది

# రెవెన్యూ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):**

రెవెన్యూ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకై, భూమి లభ్యత ప్రతిపాదనలు, పాత ధాన్యం సేకరణ, ధాన్యం నిలువ చేసిన భవనాలు, ఓఆర్సి 38ఇ, ధరణి పెండెన్సీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మండల తహసిల్దార్లు, రెవెన్యూ సంబంధిత సూపరింటెండెంట్ లతో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... అపరిష్కృతంగా ఉన్న భూముల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులకు సూచించారు. ధరణిలో ఎలాంటి పెండింగ్ లు ఉండకుండా ఫైల్స్ క్లియరెన్స్ చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి గుర్తించబడిన భూముల వివరాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భవనాలు నిర్మాణాలకు సంబంధించిన భూములను గుర్తించడంతోపాటు




ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను సమర్పించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే విద్యా సంస్థల కు పంపించే బియ్యం లభ్యత, నాణ్యతను అదేవిధంగా బియ్యం నిలువ గోదాములను, చౌకధర దుకాణాలను తనిఖీలు చేసి ఎప్పటి కప్పుడు పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో వాసు చంద్ర, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామ్ రెడ్డి, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

**- ఏడుగురు వ్యక్తులను పట్టుకుని లారీలు జెసిబి ని సీజ్ చేసిన పోలీసులు**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):**

అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నా ఏడుగురు వ్యక్తులను పట్టుకుని వారి వాహనాలను టాస్క్ ఫోర్స్ పోలీసులు సీజ్ చేశారు. వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దన్నారం గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టిని తరలిస్తున్నా వారిపైన జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు దాడిలు చేసి 7గురు వ్యక్తులను పట్టుకుని,2 లారీలు, 1టిప్పర్ తో పాటు 1జెసిబిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఇట్టి విషయం పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తే టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ని సెల్ నెంబర్ 8712670022 ద్వారా సంప్రదించాలని సూచించారు.



# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం సాధారణ సమావేశం, సమావేశం నిర్వహించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సమావేశంలో నీటి సరఫరా, పారిశుద్ధ్యము, పట్టణ అభివృద్ధి గురించి పట్టణ పరిశుభ్రత పై చర్చించారు సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు చెవిటి లింగం, ఆడెపుసరేందర్, యాటా కనకవ్వ, జుబేద ఖాతున్ తుమ్మలపల్లి లీల, ముత్యాల తార, పచ్చిమట్ల సతీష్ గౌడ్ కో ఆప్షన్ సభ్యులు ఆరోగ్య రెడ్డి , జీబా బేగం నాగేశ్వరరావు మునిసిపల్ కమిషనర్ ఎస్ నాగేందర్ మేనేజర్ ప్రభాకర్, ఏఈ శ్రీనాథ్, టిపిఓ కళ్యాణ్ చక్రవర్తి, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, మునిసిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు గణిత విభాగంలో టాలెంట్ టెస్ట్

**-హ్యాపీలి ఆర్గనైజేషన్ సంస్థ ఫౌండర్ శ్రీకాంత్**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

ప్రభుత్వ, ప్రైవేటు 100 పాఠశాలలో విద్యార్థులకు గణిత విభాగంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగిందని లీడ్ లైఫ్ హ్యాపీలి ఆర్గనైజేషన్ సంస్థ ఫౌండర్ శ్రీకాంత్ తెలిపారు.సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి టాలెంట్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. దాతల సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా బుక్స్,పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించుకోవడానికి, భవిష్యత్తు పోటీ పరీక్షలలో రాణించడం కోసం టాలెంట్ టెస్టులు నిర్వహిస్తున్నామని చెప్పారు. మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ హెడ్ పంజ రమేష్ యాదవ్, కోఆర్డినేటర్ పి. దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనానికి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు



**ప్రజా జ్యోతి - దుబ్బాక**

ద్విచక్ర వాహనానికి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టడంతో ఆ వాహనం పూర్తిగా దగ్ధమైన ఘటన దుబాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 11వ వార్డులో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. బాధితుడు ఎండీ.ముస్తఫా,స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.ముస్తఫా కు చెందిన మాఇస్ట్రో బైక్ ను ఎప్పటిలాగే తన ఇంటి ముందర నిలిపాడు.శుక్రవారం అర్ధరాత్రి బురఖా ధరించిన గుర్తు తెలియని దుండగుడు తన వెంట తెచ్చుకున్న పెట్రోలు బైక్ పై పోసి దగ్ధం చేసిన ఘటన ఆ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ ఇంటి వద్దనున్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి.బైక్ పూర్తిగా దగ్ధం అయింది.కాగా ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఏఎస్ఐ సంధాని తెలిపారు.

## గురుకులాల ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోవాలి

**- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):



ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాలకు నిర్వహించే పరీక్షకు ఫిబ్రవరి 1వ తేదీ లోపు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. 2025-26 సంవత్సర 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు గాను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకు నేందుకు 100 రూపాయలు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. మీ సేవలో దరఖాస్తు చేసుకునేందుకు సాధ్యం కానీ ఎడల స్థానికంగా ఉండే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునే క్రమంలో కులము, ఆదాయము, పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నంబర్ ను ఆన్లైన్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

## మైనర్లకు వాహనాలిస్తే జైలుకే :ఎస్సై వెంకట్ రెడ్డి

**- మైనర్లు వాహనాలు నడిపితే పట్టు బడితే తల్లిదండ్రులపై కేసు**

**- వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు**

సిర్గాపూర్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):




సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. మైనర్ల కు వాహనాలు ఇవ్వొద్దని, మైనర్లు వాహనాలు నడిపి పోలీసుల కు పట్టుబడితే తల్లిదండ్రులదే బాధ్యత న్నారు. ఒకవేల మైనర్లు వాహనాలు నడిపి పట్టు పడితే జైలుకు పంపి స్తామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఒకవేళ తల్లి దండ్రులు వాహనాలు ఇచ్చినట్లైతే తల్లిదండ్రులపై కేసు నమోదు చెయ్యడం జరుగుతుందన్నారు. మైనర్లు వాహనాలు నడపడంతో ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని, అలాగే ఇతర ప్రయా ణికుల కూ తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఎస్సై వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## నల్లవాగు గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

సిర్గాపూర్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవా గు (సుల్తానాబాద్) సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే పరీక్షకు ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఆన్లైన్ లో రూ. 100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తిరుపతయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాంఘిక, గిరిజన గురుకులాల తో పాటు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రవేశం కోసం ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు రామాయంపేట క్రీడాకారులు

**- డిసెంబర్ 31 నుండి 2 జనవరి వరకు పోటీలు**

**- ఉమ్మడి జిల్లా నుండి పేటకు చెందిన ముగ్గురు అర్చరి ప్లేయర్స్**

రామాయంపేట డిసెంబర్ 28 ప్రజాజ్యోతి





తెలంగాణ రాష్ట్ర సీఎం గ్రామ మండల పట్టణ జిల్లా స్థాయిలో జరిగిన అనంతరం ఈనెల 31 నుండి 2 ,3 తారీకు వరకు రాష్ట్రంలోని వివిధ పట్టణాల్లో వివిధ విభాగాల్లో క్రీడలు నిర్వహించబడుతున్నాయి తెలంగాణ రాష్ట్ర విలువిద్య పోటీలకు రామాయంపేట పట్టణం నుండి పాల్గొన్న విలువిద్య క్రీడాకారులు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ఏకగ్రీవంగా రాష్ట్రస్థాయికి ఎంపిక జరిగిందని జిల్లా క్రీడా కార్యాలయం నుండి రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలు జరిగే ఖమ్మంకు పంపించడం జరుగుతుందని ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ నిర్వహించడం జరిగిందని జిల్లా క్రీడా కార్యాలయం అధికారులు తెలిపారు ఈ పోటీలకు ఓపెన్ టు పోటీలలో పేటకు చెందిన చిత్రసత్యనారాయణ కస్తూరి హర్షవర్ధన్ పుట్టి చిన్ను సాయి పాల్గొనుటకు నేడు సాయంత్రానికి ఖమ్మం వెళ్లడినట్లు క్రీడాకారులు తెలిపారు పోటీలలో పాల్గొనటమే కాకుండా మెదక్ జిల్లా పేరు ప్రఖ్యాతులు ప్రసరింప చేస్తామని వారు తెలిపారు

## అనారోగ్యంతో సీనియర్ జర్నలిస్టు మృతి.

**- అంత్యక్రియలకు హాజరైన టీయూడబ్ల్యూజే... ఐజేయు నాయకులు...**

**- రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి.**

**- జిల్లా అధ్యక్షులు..శంకర్ దయాళ్ చారి....జిల్లా రాష్ట్ర నాయకులు....**

మెదక్ (ప్రజాజ్యోతి ):



సీనియర్ జర్నలిస్ట్ పాతూరి నర్సాగౌడ్ అనారోగ్యంతో శనివారం తెల్లవారు ఝామున మరణించాడు.. అంత్యక్రియలు అయన స్వగ్రామం నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో శనివారం రోజు జరిగాయి.. మెదక్ లో ప్రజాశక్తి, ఆంధ్రప్రభ విలేకరిగా అనేక సంవత్సరాలపాటు ఆయన పనిచేశారు. ఆంధ్ర జ్యోతి లో సబ్ ఎడిటర్ గా చాలా కాలంపాటు పనిచేశారు. నర్సా గౌడ్ మరణం విషయం తెలుసుకొని టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు రాష్ట్ర గ్రామీణ విలేకరుల సంక్షేమ కమిటీ సభ్యులు కంది,శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జి.శ్రీనివాస్ శర్మ,, తదితరులు నస్కల్ గ్రామానికి చేరుకొని అంత్య క్రియలో పాల్గొన్నారు. అలాగే జర్నలిస్టుల ద్వారా విషయం తెలుసుకున్న లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయలను ఆయన కుమారు లకు అందజే సారు. అంత్య క్రియ ల్లో స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బల్ల యాదగిరి, టీ యూడబ్ల్యూజ్ నాయకులు శ్రీధర్, చంద్రపు అమరేందర్ రెడ్డి, పాతూరి రమేష్ గౌడ్, వూ డెం దేవరాజు, మద్దెల సత్య నారాయణ, కట్ట ప్రభాకర్, రాగి లింగం, రాధా కిషన్, రాజు, చంద్రం గౌడ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు కాగా జర్నలిస్టు నర్సా గౌడ్ మృతి పట్ల ఐజెయూ సభ్యులు బుక్క అశోక్, సోషల్ మీడియా కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు సంతాపం తెలిపారు.

## మా టీచర్లు మాకు కావాలంటూ కెజిబివి విద్యార్థినుల ధర్నా

జర్పల్ల డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)



మా టీచర్లు మాకు కావాలంటూ శనివారం రోజు కస్తూరిబా గాంధీ విద్యాలయం విద్యార్థినులు నియోజకవర్గం లోని నవాబుపేట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు గల మైదానంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గోడు వెళ్ళ బోసుకున్నారు. సుమారు 20 రోజులుగా తమ పాఠశాల ఉపాధ్యాయులు ధర్నా చేస్తుండడం వల్ల తమకు పాఠాలు బోధించేవారు లేకుండా పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలు సమీపిస్తున్న ఈ సమయంలో పాఠాలు బోధించకుంటే తాము ఎలా చదువుకోవాలని వారు ప్రశ్నించారు. ఇప్పటికే పోర్షన్ చాలా వెనుకబడి ఉన్నామని, అధికారులు చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సత్ఫలితాలను ఇవ్వడం లేదని, ఇలాగే విద్యాలయంలో విద్యా బోధన కొనసాగితే తమ ఉత్తీర్ణత ప్రశ్నార్థకంగా మారుతుందని వారు కన్నీరు మున్నీరయ్యారు. అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి తమ ఉపాధ్యాయుల డిమాండ్లను అంగీకరించి వారితో సమ్మె విరమణ చేయించి తిరిగి వెంటనే విధుల్లో చేరి తమకు పాఠాలు బోధించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకపోతుండడం వల్ల తాము విద్యాలయంలో ఆవాసం ఉండలేకపోతున్నామని, తమకు ఎల్లప్పుడూ తోడు నీడగా వెన్నంటి ఉండే తమ ఉపాధ్యాయులు తిరిగి విధుల్లో చేరితేనే తాము ధైర్యంగా విద్యాలయంలో ఆవాసం ఉండగలుగుతామని వారన్నారు. విద్యార్థినులు పెద్ద ఎత్తున తరలివచ్చి మైదానంలో మూకుమ్మడిగా ధర్నా చేయడాన్ని గమనించిన మండల అధికార యంత్రాంగం వారితో ధర్నాను విరమింప చేసేందుకు అష్ట కష్టాలు పడ్డారు. అధికారులు ఎంత నచ్చజెప్పినా విద్యార్థినిలు చాలాసేపటి వరకు వారి మాటలు వినలేదు. తమ టీచర్లను తమ వద్దకు పంపితేనే ధర్నాను విరమిస్తామని మైదానంలో భీష్మించుకు కూర్చున్నారు. అనంతరం అధికారులు వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చి సమ్మె చేస్తున్న వారి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసి సాధ్యమైనంత త్వరలో వారిని విధుల్లో చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చి వారి ధర్నాను విరమింపజేసి తిరిగి కస్తూరి బాగాంధీ విద్యాలయానికి వారిని తరలించారు. దీంతో శనివారానికి విద్యార్థినుల ధర్నా సుఖాంతమైంది.

# నిరుద్యోగులపై పన్నుల భారం తగదు

**- తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియమాకాల దరఖాస్తులపై జీఎస్టి ని ఉపసంహరించుకోవాలి**

**- జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులపై పన్నుల భారాలు మోపడం తగదని,తక్షణమే ఉద్యోగ నియామకాల దరఖాస్తులపై జీఎస్టి వసూలు చేయడాన్ని ఉపసంహరించు కొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ సందర్భంగా వర్ధం సైదులు మాట్లాడుతూ. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక దరఖాస్తు ఫారాల పై జీఎస్టి ను వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. అన్ని వస్తువుల పైన పన్నుల భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వం ఆఖరికి నిరుద్యోగ యువతను కూడా వదలట్లేదన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిపిస్తున్నారని, కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలకు దూరం చేసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం, అప్పుడప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ లపై దరఖాస్తులకు జీఎస్టీ ని విధించడం దుర్మార్గమని అన్నారు. అగ్నివీర్ తో సహా మిగిలిన ఉద్యోగ నియామకాల దరఖాస్తు ఫారాలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తుందని, ఉత్తరప్రదేశ్ లోని కళ్యాణ్ సింగ్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఇన్సిట్యూట్లోని పలు ఉద్యోగ ఖాళీల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ దరఖాస్తు ఫీజు తో పాటు దానిపై 18% జీఎస్టిని వేశారు. నోటిఫికేషన్ లో అన్ రిజర్వ్ ,ఓబిసి కేటగిరీల వారికి రూ1000,ఎస్సీ/ఎస్టీలకు రూ600 దరఖాస్తు ఫీజు ఉండగా దానిపై జీఎస్టి 18 శాతం ఉంది. నిరుద్యోగ యువత పై అదనపు భారాలు మోపిన జీఎస్టిని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించు కొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఉద్యోగాలు కల్పించే వరకు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత పై జీఎస్టిని విధించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి






**-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**

నాగర్ కర్నూల్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు.శనివారం తెలకపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాకుండా గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాధికారి ఆకస్మికంగా తనకి నిర్వహించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి గదిలో ఆంగ్ల మాధ్యమంలో ఉపాధ్యాయురాలి బోధన ప్రక్రియను విద్యార్థులతో కలిసి విని కేజీబీవీ విద్యార్థులతో కలిసి భోజనం ఉపాధ్యాయుల బోధన పద్ధతులను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులను ద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల,పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయుల కృషి వల్లే ప్రభుత్వ పాఠశాలల విద్యా బలోపేతం అవుతుందని, ఆత్మసాక్షిగా పట్టుదలతో పని చేస్తే పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారి రాబోయే తరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన అనేకమంది ఉన్నతమైన స్థానాలు అవరోధించారని ప్రస్తుతం ఉన్న పరిస్థితులు,ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు అదేవిధంగా విద్యార్థుల గొప్పతనాన్ని ప్రదర్శనల విద్యార్థుల ఫలితాలు అందరికీ తెలిసేలా ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసేలా చేయాలన్నారు.రానున్న పదవ తరగతి ఫలితాల్లో నాగర్కర్నూల్ జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమ స్థానాల్లో మెరుగుపరిచేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.డీఈఓ వెంట జిల్లా కేజీబీవీ పర్యవేక్షణ అధికారి శోభారాణి,తెలకపల్లి ఎంఈఓ శ్రీనివాసరెడ్డి లో ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి డిసెంబర్28:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శనివారం ఆమె నారాయణపేట మండలంలోని లింగంపల్లి, కొల్లంపల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇళ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సర్వేకు సర్వర్ సమస్య ఉంటుందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగ, ఆఫ్ లైన్ లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసుకొని తర్వాత ఆన్ లైన్ చేసుకోవాలని ఆమె సూచించారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మన జిల్లాలో సర్వే మందకొడిగా సాగుతుందని, సర్వే నువ్వు వేగిరం చేసి నెలాఖరులోపు సర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటింట ఇందిరమ్మ గృహ సర్వే:ఎంపీడీఓ మల్సూర్ నాయక్

సిర్గాపూర్ డిసెంబర్ 28(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎంపీడీఓ మల్సూర్ నాయక్ శనివారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ...సిర్గాపూర్ మండల కేంద్రంలో, పరిధిలోని గ్రామా పంచాయతీలలో గత పది రోజులుగా గ్రామ కార్యదర్శులు, సిబ్బంది ఇంటింటికి తిరిగి ఇందిరమ్మ గృహ సర్వే పక్కందీగా నిర్వహిస్తున్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు దీనికి అర్హులు. ఎవరికైతే ఇంటి స్థలం ఉందో వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి ప్రభుత్వం చేస్తున్న సర్వే ఇది అన్నారు. అలాగే ఎవరైతే గ్రామంలో లేనివారు, గ్రామంలో ఉండి కూడా పేర్లు నమోదు చేసుకోని వారు నమోదు చేసుకోవాలన్నారు. మంగళవారం తో ఈ ఇందిరమ్మ సర్వే ముగిస్తుందని, అందువల్ల ఎవరైనా పేర్లు నమోదు చేసుకొని వారు ఉంటే నమోదు చేసుకోగలరని అన్నారు. మంగళవారం 31 తేదీతో ఈ ఇందిరమ్మ సర్వే ముగుస్తోందన్నారు. గ్రామానికి వచ్చి తన నివాసం ముందు నిలబడి ఒక ఫోటో ఇవ్వ వలసి ఉంటుందన్నారు. ఎవరైనా తెలిసిన వారు, బంధువులు, ఇంటిపక్క వారు ఉన్నవారు. గ్రామంలో లేక పోతే వారికి ఈ విష యాన్ని తెలియజేయగలరని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలంద రూ సహకరించి ఈ లోపు పేర్లు నమోదు ఎంపీడీఓ మల్సూర్ నాయక్ తెలిపారు.

## మంజీరా నదిలో గుర్తుతెలియని మృతదేహం

కొల్చారం... డిసెంబర్ 28:(ప్రజాజ్యోతి)



కొల్చారం మండల పరిధిలో పోతాం శెట్టిపల్లి గ్రామ శివారులో గల ఏడుపాయల దేవస్థానం నకు వెళ్ళు దారిలో మొదటి బ్రిడ్జి కింద నీటి మడుగులో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం గుర్తించినట్లు అతని వయస్సు అందజ 40-50 సంవత్సరాలు ఉంటుందని మృతుడి ఒంటి మీద ఎర్రటి ఆఫ్ బనియన్ ఉండి బ్లు కలర్ ప్యాంట్ కలిగి ఉన్నాడు అతడి కుడి చేతికి నల్లటి దారం కట్టుకొని ఉన్నాడు పోతాంశెట్టిపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి అరుంధతి పిర్యాది మేరకు ఏఎస్ఐ రమావ త్ తారా సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు మృత దేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన వెల్లడించారు.

## బీసీ సంఘం కార్యకర్తను పరామర్శించిన నాయకులు



నాగర్ కర్నూల్,డిసెంబర్ 28ప్రజా జ్యోతి

రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీసీ సంఘం కార్యకర్త కొట్ర శ్రీనివాసులును ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్,పొలిటికల్ జె ఏ సి జిల్లా అధ్యక్షుడు దాస్నోజు అరవింద్ చారి పరామర్శించి ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి అతనికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని కలిగించారు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. సిపిఎం పార్టీ




వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)

చిన్నంబావి మండలం గూడెం గ్రామంలో అర్హులందరికీ ఇందిర ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు గూడెం గ్రామ చరిత్రలో మొట్టమొదటిసారి ఏ రాజకీయ పార్టీ కూడా చేయని పేదల కోసం పోరాటం చేస్తున్న సిపిఎం పార్టీ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అలాగే వృద్ధాప్య పెన్షన్ వికలాంగులకు పెన్షన్లు ఇవ్వాలని భూములేని నిరుపేదాలకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని నిబంధనలు లేకుండా కూలీ కుటుంబాల కు 12 వేల రూపాయలు ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేకల ఆంజనేయులు .ఈ దీక్షలను ప్రారంభించారు .ఈ దీక్ష కార్యక్రమంలో పలువురు సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు .ఎం వెంకటేష్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి .ఎం వెంకటయ్య గూడెం గ్రామ శాఖకార్యదర్శి రంగన్న .జయమ్మ .చిట్టెమ్మ. మద్దమ్మ .ఆశమ్మ .సువర్ణ .లక్ష్మి దేవి. కుక్కన్న .గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ వితరణ




కల్వకుర్తి డిసెంబర్ 28( ప్రజా జ్యోతి):

కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉరుకొండ మండలం రామిరెడ్డిపల్లి గ్రామంలోని అయ్యప్ప దేవాలయానికి వాటర్ ట్యాంక్ వితరణ చేశారు. అయ్యప్ప స్వాములు వాటర్ ట్యాంక్ అందజేసిన దాత వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కల్వ హరి కృష్ణ ను శాలువాతో ఘనంగా సన్మానించడం సన్మానించారు అనంతరం హరికృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చిదిరే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, జిల్లా అధికారి కలిమిచర్ల గోపాల్, వైస్ ప్రెసిడెంట్ బాదం రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్హాబాద్ లో పర్యాటకులకు కనవిందు చేసిన పెద్దపులి

నాగర్ కర్నూల్, డిసెంబర్ 28 ప్రజా జ్యోతి

ఫర్హాబాద్ నల్లమల అడవి ప్రాంతంలో పెద్దపులి పర్యాటకులకు కనువిందు చేసింది. శనివారం పలువురు పర్యాటకులు సఫారీలో ఫర్హాబాద్ చౌరస్తా నుంచి వ్యూ పాయింట్ వెళ్తుండగా రోడ్డు దాటుతూ పెద్ద పులి కనిపించడంతో వెంటనే సిబ్బంది సఫారీని నిలిపివేశారు. ఈ క్రమంలో పర్యాటకులు,తమ ఫోన్లలో తీసిన వీడియోలు వైరల్ అయ్యాయి అడవిలో పర్యటిస్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అడవి అధికారులు హెచ్చరిస్తున్నారు.

# నో సండే నో హాలిడే:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

- పేట మున్సిపాలిటీలో సర్వే తీరుపై అసహనం
- ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్28:



ఈ నెల 29 సండే నో హాలిడే అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సర్వే సిబ్బంది కి తేల్చి చెప్పారు.నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని 7, 8 వార్డులలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను శనివారం కలెక్టర్ పర్యవేక్షించారు.ముందుగా 8 వ వార్డు అశోక్ నగర్ లో పరిశీలనకు వెళ్లిన కలెక్టర్ సర్వే ఎందుకు వేగంగా చేయడం లేదని వార్డు ఆఫీసర్ ను ప్రశ్నించారు. సర్వర్ రావడంలేదని వార్డ్ ఆఫీసర్ చెప్పడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా సరిహద్దులో గల కృష్ణ, మాగనూరు లాంటి ప్రాంతాలలో సర్వే సమస్య లేదని,జిల్లా కేంద్రంలోనే సర్వర్ ఎందుకు రావడం లేదన్నారు. కారణాలు చెప్పకుండా సర్వేను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. వలస వెళ్లిన వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి వారిని ఇక్కడికి రప్పించి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంతాలలో సర్వేను ఉదయం 7 గంటలకు ప్రారంభిస్తే, మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు ఉదయం 10 గంటల తరవాతే సర్వేకు వెళ్తున్నారని, ఎవరెవరు ఎప్పుడు సర్వేకు వెళ్తున్నారో తాను ఆన్ లైన్ లో చూస్తూనే ఉన్నానని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ప్రాంతాలలో ఉదయం 6 గంటల నుంచే సర్వే ప్రారంభించాలని, ఆ సమయంలో దరఖాస్తుదారులు అందుబాటులో ఉంటారని సర్వర్ సమస్య కూడా ఉండదని కలెక్టర్ తెలిపారు. వార్డుల వారీగా సర్వే రిపోర్ట్ ను చూసిన కలెక్టర్ పట్టణంలోని వార్డులలో సర్వే ఇంత నెమ్మదిగా జరుగుతుంటే మీరేం చేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ సునీత పై అసహనం వ్యక్తం చేశారు. లోయెస్ట్ పర్ఫామెన్స్ ఉన్న వార్డు అధికారులకు మెమోలు జారీ చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం 7 వ వార్డు పరిధిలోని భీమండి కాలనీలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించిన కలెక్టర్ ఆ వార్డు సర్వే కేవలం 20 శాతం ఉండటంపై కమిషనర్, వార్డ్ ఆఫీసర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా మున్సిపాలిటీల కంటే జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ లోనే నెమ్మదిగా సాగుతుందని, వేగం పెంచాలన్నారు. ఈనెల 29 సండే అయినా.. నో హాలిడే అని రెండు రోజుల్లో సర్వే వంద శాతం పూర్తయ్యేలా చూడాలని కమిషనర్,సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

వనపర్తి, డిసెంబరు 28 (ప్రజా జ్యోతి):



సైబర్ క్రైమ్, బాలల చట్టాలు, చైల్డ్ లేబర్, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి లో భాగంగా శనివారం కొత్తకోట మండలం అమడబాకుల కస్తూరిబా గాంధీ పాఠశాలలో అదే విధంగా సంకిరెడ్డిపల్లి గ్రామంలోని మైనార్టీ గురుకుల ఇంటర్మీడియట్ విద్యార్థులకు భేటీ బచావో భేటీ పడావో, మహిళా చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారిక కేంద్రం సిబ్బంది హాజరై మాట్లాడారు. విద్యార్థులకు బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలలపై జరిగే లైంగిక వేధింపులు, చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. సోషల్ మీడియాలో వాట్సాప్ ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ద్వారా చాలామంది సైబర్ నేరగాళ్లు ఫోన్లకు వివిధ లింకులు పంపించి అకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను కాజేస్తారని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇలాంటి సమయంలోనే విద్యార్థులు సంఘటన జరిగిన వెంబడి 1930 నెంబర్ కి కాల్ చేయడం వల్ల సైబర్ నేరాలు నుండి రక్షించబడుతుందని అన్నారు. పోక్సో చట్టం పైన విద్యార్థులు అమ్మాయిలకు ఇబ్బందుల గురి చేసినట్లయితే చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని చెప్పారు. అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ 1098, 100, 181, 14567, 1930 తదితర టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ సుమ, జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, మిషన్ పరివర్తన కోఆర్డినేటర్ సాయి లీల, కొత్తకోట ఎంఈఓ కృష్ణయ్య, కేజీబీవీ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏం.వి ఫౌండేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):



ఘనంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, ఏం.వి ఫౌండేషన్ చైర్మన్ మన్నెం వేణుగోపాల్ జన్మదిన వేడుకలు శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఏం.వి ఫౌండేషన్ చైర్మన్ మన్నెం వేణుగోపాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ నల్లజానమ్మ, శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ పడమటి అంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో రోగులకు,నిరుపేదలకు పండ్లు, బ్రెడ్లతోపాటు మధ్యాహ్నం భోజనానికి అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకొని పేదలకు, ఆసుపత్రిలో బాలింతలకు రోజులకు పండ్లు బెడ్లు తోపాటు అన్నం ప్యాకెట్లను నాతోటి స్నేహితులతో శ్రేయోభిలాషులతో కలిసి పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని పుట్టినరోజున ఈరోజుల్లో పెద్దపెద్ద కేకులను ఆర్డర్ చేసి రాత్రి సమయంలో పెద్ద ఎత్తున సెలబ్రేషన్లు చేసుకుంటుంటే మా స్నేహితుల సలహాల మేరకు గత కొంతకాలంగా నా జన్మదినం రోజున ప్రతి సంవత్సరం నేను అందుబాటులో ఉన్న ప్రదేశాలలో నిరుపేదలకు పండ్లు,బ్రెడ్లు చేస్తుండటం నాకు ఎంతో ఆనందాన్ని మిగులుస్తున్నాయని ఏం.వి ఫౌండేషన్ చైర్మన్ మన్నెం వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంకుల రామలింగం,అడ్వకేట్ నరేందర్ సాగర్,సిద్ధ లింగస్వామి,బాలన్న,కొల్మి వెంకటేష్,సంగంబండ శ్రీనివాస్ రెడ్డి,కరీం, మేస్త్రి కృష్ణ,రవికుమార్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**– సర్వే ల్యాండ్ రికార్డ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఆశయ్య,భాస్కర్**



**వనపర్తిప్రతినిధి, డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):**
సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీఎన్జీవోస్ యూనియన్ వనపర్తి జిల్లా సెక్రటరీ.రాజు, సర్వే శాఖ జోగులాంబ జోన్ ఎలక్షన్ అధికారి. రాఘవేందర్ లు అన్నారు.శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీఎన్జీవోస్ యూనియన్ వనపర్తి జిల్లా సెక్రటరీ. రాజు, సర్వే శాఖ జోగులాంబ జోన్ ఎలక్షన్ అధికారి. రాఘవేందర్ లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఉద్యోగులు టీఎన్జీవోస్ పిలుపులో భాగస్వాములు కావాలని, సంఘ బలోపేతానికి అందరూ కృషి చేయాలన్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ జిల్లా నూతన కార్యవర్గం తెలంగాణ సర్వే ల్యాండ్ రికార్డ్స్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ స్పెషల్ యూనిట్ జిల్లా అధ్యక్షులుగా ఆశయ్య, కార్యదర్శిగా జి.భాస్కర్, కోశాధికారిగా. నవీన్, అసోసియేట్ ఉపాధ్యక్షులుగా. అంజనేయులు, సహాయక అధ్యక్షులు. వెంకటలక్ష్మి, చరణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ. ఆనంద్ కుమార్, జాయింట్ కార్యదర్శిగా. సత్యనారాయణ, జి.వికాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా వసంత, వీణ రాణి, ప్రచార కార్యదర్శిగా. మన్యం కొండ, కార్యవర్గ సభ్యులుగా. స్వాతి, బి .శివయ్య, ఎండి.సలీం పాషాలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన

**– కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**కల్వకుర్తి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో వెంకటయ్య సీతారాములుఅనే వ్యక్తి నిన్న రాత్రి ప్రమాదానికి గురై చనిపోవడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వారి కుటుంబాన్ని పరామర్శించి5000/-రూ ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి మరియు బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పుర చైర్మన్ ఎడమ, సత్యం , బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి అధ్యక్షులు విజయ్ గౌడ్ , కార్మిక నాయకులు సూర్య ప్రకాష్ , మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య , నాయకులు మనోహర్ రెడ్డి , చిన్న, కల్వకుర్తి, బిఆర్ఎస్ పార్టీ సెక్రటరీ జనరల్, డొక్కా లింగమయ్య ,బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి యూత్ అధ్యక్షులు వట్టేపు కిషోర్ మార్చాల పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమల్ల, విజయ్ , యువ నాయకులు సురేష్, రమేష్, గణేష్ కృష్ణహుస్సేన్ , మరియు గ్రామస్తులు ఉన్నారు.

# జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

**– ఇంటర్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి**



**కల్వకుర్తి, డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి) :**
కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తెలంగాణ ఇంటర్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆనంతరం ప్రిన్సిపాల్ రాంరెడ్డి,లెక్చరర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన విద్య ప్రణాళికలు, రికార్డులను, విద్యార్థుల హాజరు,యూనిట్ టెస్టు పరీక్షల రిజల్ట్స్ ను పరిశీలించారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధం కావాలో మెలకువాలని అందించారు. విద్యార్థుల లాంగ్ ఆబ్సెంట్ గురించి అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు విద్యార్థుల యొక్క సంఖ్యను ఘననీయంగా పెంచి, రిజల్ట్స్ శాతాన్ని పెంచాలని సూచించారు.భవిష్యత్తులో జరగబోయే వార్షిక పరీక్షల్లో 100% రిజల్ట్స్ తేవాలని ఆదేశించారు. కళాశాల కు కావాల్సిన మౌళిక సౌకర్యాలు త్వరలోనే అందిస్తామన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి,కళాశాలకు రెగ్యులరుగా హాజరై మంచి మార్కులతో కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ వేణు, సదానందం గౌడ్, మహబూబ్ అలీ , మల్లేష్ భీమేష్ ,రాజేష్ , బాలరాజ్, శ్రీనివాస్ ,మల్లికార్జున్ పరశురాం,శ్రీనివాస్, జుబేర్ గిరిబాబు ,లక్ష్మీకాంత్ సాగర్ తదితరులు ఉన్నారు.

## భారతదేశం మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ని కోల్పోయింది

**– సిడబ్ల్యుసి మెంబర్ ఏఐసీసీ కార్యదర్శి చల్ల వంశీచంద్ రెడ్డి**



**కల్వకుర్తి,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):**
భారతదేశ మహోన్నత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ని కొలిపోవడం బాధాకరమన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నివాసంలో ఆయన పార్థివదేహాన్ని కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గొప్ప ఆర్థిక వేత్త కోల్పోయింది అని అన్నారు.అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.

## ఉత్తమ మోటివేషనల్ స్పీకర్ ట్రైనర్ గా కె భాస్కర్



**వనపర్తి, డిసెంబరు 28 (ప్రజా జ్యోతి) :**
హైదరాబాదు నగరం సికింద్రాబాద్ లోని హొటల్ మీనేర్వా గ్రాండ్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు నైపుణ్యతకు సంబంధించి రెండు రోజుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను, సినిమా యాక్టర్ ప్రదీప్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లాకు చెందిన పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి తాండకు చెందిన భాస్కర్ అద్భుతంగా ప్రతిభ కనబరిచినందుకు అతనికి యాక్టర్ ప్రదీప్ కుమార్, గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ గా ప్రశంస పత్రం అందుకున్నారు. భాస్కర్. కె ని ప్రశంసిస్తూ అతని యొక్క సేవలు విద్యార్థులకు సమాజానికి చాలా అవసరం ఉందని అన్నారు. అదేవిధంగా అతని నైపుణ్యం ద్వారా సమాజంలో అవగాహన పెంచాలని చెప్పారు. ట్రైనింగ్ లో అతను మొదటి స్థానంలో రావడం చాలా గర్వకారణమని గ్రామస్తులు అయనను అభినందించారు.

## నేరల నియంత్రణకు సీసీ కెమెరా దోహదం



**(ప్రజా జ్యోతి) ప్రతినిధి డిసెంబర్ 28**
నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు దోహదం చేస్తాయని కృష్ణ పోలీసులు అన్నారు. శనివారం మండల పరిధిలోని ముురహరదొడ్డి గ్రామంలో సీసీ కెమెరాల ఉపయోగాల గురించి ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి వివరించారు, ఈ సందర్భంగా నేర నియంత్రణ, ప్రజల భద్రతకు సిసి కెమెరాలు తోడ్పడతాయని సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించ వచ్చన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, గ్రామాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని దొంగతనాలను నివారణకు రోడ్డు ప్రమాదంలో వాహనలను గుర్తిం చేందుకు సీసీ కెమెరాతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న. హెడ్ కానిస్టేబుల్స్ రామ స్వామి, రవి, వంశీ, చంద్రశేఖర్, గ్రామ పంచ సెక్యూరిటీ రాజు, గ్రామ యూత్ లీడర్ దేవరాజ్, వీరేష్, కాంగ్రెస్ లీడర్, రాకేష్, కే.జింధప్ప, ఏజనార్ధన్, బి జిందప్ప, కే శేఖర్, ఎం లక్ష్మప్ప, బ్యాగరీ మహదేవ్, కన్నప్ప, బి శీను. తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ ఖాజా అబ్దుల్లా బిన్ సిద్దిఖ్ చీస్తి,యాబా దర్గా 52 వ ఉర్సు ఉత్సవాలు

**- చద్దర్ సమర్పించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

జడ్చర్ల డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ ప్రక్కన వెలిసిన హజ్రత్ ఖాజా అబ్దుల్లా బిన్ సిద్ధిఖీ చీస్తి మిర్జాయి యాబా దర్గా 52 వ ఉర్సు ఉత్సవాలు డిసెంబర్ 27 నుంచి ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా శనివారం రోజు పట్టణంలోని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ని దర్గాకు చద్దర్ సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకతీతంగా ప్రజలు పాల్గొని వారి యొక్క మొక్కులను తీర్చుకుంటారని పేర్కొన్నారు, అదేవిధంగా దర్గా అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఉర్సు ఉత్సవాల్లో వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి ఇక్కడికి రావడం చాలా గొప్ప విషయం అన్నారు. గంధం సమర్పించిన అనంతరం దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హస్సేన్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా దర్గా పీఠాధిపతులు మాట్లాడుతూ 29 న దీపారాధన 30న ఖత్మే ఖూరన్ కార్యక్రమలు జరుగుతాయి అని పేర్కొన్నారు,ఈ ఉర్సు ఉత్సవాలకు జడ్చర్ల నియోజకవర్గం నుండే కాకుండా హైదరాబాద్, తెలంగాణ ఆంధ్ర



ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు, దర్గాలో తమ మొక్కులు చెల్లిస్తారు అని అన్నారు, దర్గాలో ఆవరణలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి ఏర్పాట్లు చేసినట్లు పీఠాధిపతి కిజర్ బిన్ హస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంగీత అకాడమీ మాజీ చైర్మన్ బద్మి శివకుమార్, బుక్క వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు రబ్బాని,సయ్యద్ మినాజుద్దీన్, మహమ్మద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కాలని త్వరితగతిన పూర్తి చేయాలి

**-గృహనిర్మాణ శాఖ అధికారులతో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



జడ్చర్ల : డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)

గృహనిర్మాణ శాఖ పీడీతో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జడ్చర్ల జర్నలిస్టు కాలనీలోని ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గృహనిర్మాణశాఖ పీడీ భాస్కర్కు సూచించారు. శనివారం గృహనిర్మాణ శాఖ అధికారులు ఎమ్మెల్యేను కలుసుకుని డబుల్ బెడ్రూంల ప్రగతిపై మాట్లాడారు. జర్నలిస్టు కాలనికి సంబంధించి మౌళిక సదుపాయాల కల్పనకు రూ.40లక్షలు మంజూరైనందున వాటికి సంబంధించి టెండర్లు వేయబోతున్నామని పీడీ ఎమ్మెల్యేకు తెలియజేశారు. అదే విదంగా నియోజకవర్గంలోని మరికొన్ని డబుల్ బెడ్రూంలకు మంజూరైన నిధుల గూర్చి వివరించి వాటికి సైతం టెండర్లు పిలుస్తున్నామని వివరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించి టెండర్లు వేసి వనులు పూర్తిచేయాలన్నారు. ప్రస్తుతం పనులు ప్రారంభం అయ్యాయని, సీడి ఆయన దృష్టికి తెచ్చారు. జనవరి మొదటి వారంలో కాలని సందర్శించి వనుల పురోగతిపై సమీక్ష నిర్వహిద్దామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో గృహనిర్మాణ శాఖ డెప్యూటీ ఈఈ నాగేంద్రంగౌడ్, ఏఈ కుమార్, జర్నలిస్ట్ జేఏసి కన్వీనర్ వి.కృష్ణలు ఉన్నారు.

## అజ్మీర్ దర్గాకు చాదర్ పంపిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల : డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)



ముస్లింలు అత్యంత పరమ పవిత్రంగా భావించే అజ్మీర్ దర్గాకు మాజీ మంత్రి మహబూబ్నగర్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి చాదర్ గిలాస్ పంపించారు. జడ్చర్ల పట్టణానికి చెందిన ఇబ్రహీం చిస్తీ అహ్మద్ చిస్తీ అబ్రవర్ చిస్తీ ఇంతియాజ్ చిస్తీ ఆదివారం అజ్మీర్ దర్గా దైవదర్శనానికి వెళ్తున్నట్లు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న లక్ష్మారెడ్డి జడ్చర్ల పట్టణంలోని తన నివాసంలో టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ముస్లిం మత పెద్దల సమక్షంలో ముందుగా దైవ ప్రార్థనలు జరిపారు అనంతరం తన తరఫున అజ్మీర్ దర్గాలో చాదర్ గిలాఫ్ సమర్పించాలని అజ్మీర్ దర్గా దర్శనానికి వెళ్తున్న వారికి లక్ష్మారెడ్డి గిలాఫ్ అందజేశారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని అన్నారు అజ్మీర్ దర్గాలో బిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం రావాలని రాష్ట్ర ప్రజలు తోపాటు జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని దర్గాలో ప్రార్థించాలని అజ్మీర్ వెళ్తున్న వారి ప్రయాణం సుఖ ప్రయాణం కావాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య కౌన్సిలర్లు చైతన్య, లత, సతీష్, మహేష్, జ్యోతి, కృష్ణారెడ్డి, శ్రీశైలమ్మ ,బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు ఆఫీజ్ ఉర్ రహేమాన్, దానేష్, మహమూద్, పర్వాత రెడ్డి శ్రీకాంత్ ఇంతియాజ్ కొండల్ కృష్ణారెడ్డి నరసింహులు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బహిర్గతమైన పార్టీ నాయకుల్లోని విభేదాలు పార్టీ భవితవ్యంపై నాయకుల ఆందోళన

జడ్చర్ల డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)

నియోజకవర్గంలోని నవాబుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో నివురు గప్పిన నిప్పులా నెలకొన్న విభేదాలు మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన తానెం రాజును పార్టీ నుండి సస్పెండ్ చేయడంతో బహిర్గతమయ్యాయి. పార్టీలోని నాయకుల్లో నెలకొన్న విభేదాలను కప్పిపుచ్చడానికి శతవిధాలా ఆ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నా కూడా రాజు సస్పెన్షన్ తో వాస్తవాలు వెలుగులోకి రానే వచ్చాయి. పార్టీలో గ్రూపు రాజకీయాలు జోరుగా కొనసాగుతున్నట్లు రాజు అరెస్టుతో తేటతెల్లమయింది. మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ పాలకవర్గ కమిటీ చైర్మన్ గా తిప్పిరెడ్డి జగన్మోహన్ రెడ్డి నియామకాన్ని నిరసిస్తూ రాజు ఎమ్మెల్యే నిర్ణయాన్ని పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ఒకరోజు ముందు ప్రతిఘటించారు. అంతేకాక పార్టీకి సీనియర్లు చేసిన సేవలను విస్మరించి పార్టీ నుండి వేరే పార్టీలోకి వెళ్లి వేరే పార్టీలోకి వెళ్లి తిరిగి పార్టీలో చేరిన వ్యక్తికి చైర్మన్ పదవి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన పార్టీ నాయకులను, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి లను ప్రశ్నించారు. అంతేకాక తనను ప్రశ్నించిన కొందరు నాయకులు, కార్యకర్తల వైఖరిని ఆయన తీవ్ర స్వరంతో నిరసించారు. అందుకు గాను రాజును పార్టీ నుండి సస్పెండ్ చేశారు. తన సస్పెండ్ ను ఆయన అంగీకరించకపోగా కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న విభేదాలను ఎత్తిచూపారు. పార్టీలోని భూ వర్గం నాయకులు మరో వర్గం నాయకుల ఎదుగుదలను సహించడం లేదని, ఎదుగుదలకు వారు ఎంతకు ఒప్పుకోవడం లేదని, అడుగడుగునా ఎదుగుదలను అడ్డుకుంటున్నారని ఆయన తెలిపారు. అందువల్లే మండలంలో పార్టీ అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన ఆరోపించారు. అర్హత కలిగిన నాయకుల సేవలను విస్మరించి అర్హత లేని వ్యక్తులకు పదవులు కట్టబెడుతుండడం వల్లే ఇలాంటి పరిస్థితి దాపురించిందని రాజు ఆరోపించారు. పార్టీలో సుదీర్ఘకాలం నుండి ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ అభ్యర్థుల గెలుపు స్వచ్ఛందంగా పనిచేస్తున్న తనను పార్టీ



నుండి బహిష్కరించే అధికారం రామచంద్రయ్యకు లేదని, తాను ఒకవేళ తప్పు చేసి ఉంటే తనకు పార్టీ షోకాజ్ నోటీస్ జారీ చేసి వివరణ తీసుకుని, తన వివరణ సమంజసంగా లేకుంటే ఆ తర్వాత పార్టీ నుండి సస్పెండ్ చేయాల్సి ఉండేదని ఏకపక్షంగా తనను పార్టీ నుండి సస్పెండ్ చేయడం తగదని ఆ పార్టీ బహిష్కృత నేత తానెం రాజు " ప్రజా జ్యోతి " తో వాపోయారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాను కాంగ్రెస్ పార్టీని వీడబోనని, తన చివరి శ్వాస వరకు పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీలోనే ఉండి తుది శ్వాస విడుస్తానని, ఊపిరి ఉన్నంతవరకు తన లాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడికి అన్యాయం జరగకుండా పోరాడుతానని, తను తనువు చాలించిన తర్వాత తన పార్థీవ దేహంపై కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఉండేటట్లు ఏర్పాట్లు చేసుకున్నానని రాజు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి రాజు బహిష్కరణతో ఆ పార్టీలోని అంతర్గత విభేదాలు బహిర్గతమయ్యాయి. ఈ విభేదాలు ఎలాంటి దుష్పరిణామాలకు దారి తీస్తాయోనని ఆ పార్టీ నాయకులు ఆందోళన చెందుతున్నారు.కాగా రాజుకు ఎలాంటి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా పార్టీ నుండి బహిష్కరించడంతో పార్టీలో ప్రశ్నించే గొంతుకలను నొక్కే ప్రయత్నమేమైనా జరుగుతున్నదేమోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే

కేశంపేట డిసెంబర్ 28 ( ప్రజా జ్యోతి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే కేశంపేట మండల కేంద్రంలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభి సుందరయ్య (మాజీ డిప్యూటీ సర్పంచ్) సీనియర్ నాయకులు చేవెళ్ల నర్సింలు తాండ్ర కృష్ణారెడ్డి ఇంటింటి సర్వేలో పాల్గొని ఇంద్రమ్మ ఇండ్లకు అర్హులైన వారి ఇంటి దగ్గరకు వెళ్లి సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభాకర్ ఆమంచ బాలరాజు ఉత్తరాశి పల్లి యాదయ్య తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు



# స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఊర్కొండ పురవీధులు

**–ఊర్కొండ ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ**

**జడ్చర్ల : డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)**

ఊరుకొండ మండల కేంద్రంలోని కల్వకుర్తి జడ్చర్ల నియోజకవర్గం సమక్షంలో ఎస్వీ ఎంక్లేవ్ వద్ద బిజెపి నేత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా కనుల పండుగ సాగింది. మహా పడిపూజ సందర్భంగా ముందుగా గణపతి కుమారస్వామి మెట్ల పూజలను జరిపించారు అయ్యప్ప స్వామి పూజ అనంతరం విగ్రహానికి పంచామృతాభిషేకం కుంకుమ చందన పసుపు బస్మాభిషేకాలను చేశారు మహా మంగళహారితో పూజా కార్యక్రమాన్ని ముగించారు. అనంతరం ముచ్చర్ల జనార్దన్ రెడ్డి దంపతులకు గురుస్వాములు అయ్యప్ప స్వాములు ఆశీర్వదించారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి కల్వకుర్తి జడ్చర్ల నియోజకవర్గంలోని అయ్యప్ప స్వాముల తో పాటు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల జిల్లా కేంద్రం నుండి 1000 మందికి పైగా అయ్యప్ప మాలధారణ భక్తులు హాజరై అయ్యప్ప స్వామికి పంచామృతలతో అభిషేకం నిర్వహించారు స్వామివారిని స్మరిస్తూ భజన కీర్తనలతో పాటలతో ఊరుకొండ పురవీధులు స్వామియే శరణం అయ్యప్ప అయ్యప్ప స్వామి శరణం శరణం నామస్మరణంతో



మారుమోగాయి అనంతరం అయ్యప్ప భక్తులకు అయ్యప్ప స్వాములకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి బిజెపి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి తో పాటు వివిధ పార్టీల నాయకులు కల్వకుర్తి జడ్చర్ల పట్టణంలోని అయ్యప్ప స్వాములు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి సేవలో తరించారు. మండల కేంద్రంలో ఇంత పెద్ద అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించడం పట్ల మండల ప్రజలు అయ్యప్ప స్వాములు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యాభివృద్ధిలో జిల్లా ముందుండాలి జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించి జిల్లాను అగ్రగామిగా నిలపాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రోడ్లు,భవనాల అతిథి గృహంలో పీఆర్టీయూ తెలంగాణ నవాబుపేట మండలం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 కాలమానిని (క్యాలెండర్) ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇచ్చి ఇంతకుముందెన్నడూ లేని విధంగా పాఠశాలలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించడమే కాకుండా నూతన ఉపాధ్యాయులను నియమించిందని తెలిపారు. పీఆర్టీయూ తెలంగాణ కృషి అభినంద నీయం ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ తెలంగాణ ముందు వరుసలో ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ అనిరుధ్ రెడ్డి అభినందించారు. చెడు వ్యసనాలను నివారించాలి విద్యార్థుల తల్లిదండ్రులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా ఉపాధ్యాయులు గ్రామాలలో చైతన్యం తీసుకురావాలని జడ్చర్ల ఎమ్మెల్యే పీఆర్టీయూ తెలంగాణ నాయకులతో అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చెడు వ్యసనాలకు బానిసలై విద్యార్థుల భవిష్యత్తు ను నిర్లక్ష్యం చేస్తున్నారని, తల్లిదండ్రులు చెడు వ్యసనాలను త్యజించి విద్యార్థుల విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించేలా ఉపాధ్యాయులు గ్రామాలలో చైతన్యం తీసుకొని



రావాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించడానికి స్టడీ మెటీరియల్ ముద్రిస్తున్నామని, త్వరలోనే ఆ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేస్తామని తెలిపారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతిసింగ్ ఆధ్వర్యంలో పీఆర్టీయూ తెలంగాణ నవాబుపేట మండల శాఖ అధ్యక్షులు శ్యామ్ సుందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని (క్యాలెండర్) ను ఆవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే ను జిల్లా అధ్యక్షులు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ లు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సిములు, మండల కోశాధికారి భీమ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు పిజేఆర్ చేసిన సేవలు మరవలేనివి...

**– పిజెఆర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి...**

**– కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

పేద ప్రజలకు పి జనార్దన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ లోని మూసపేట్ గుడ్ సెట్ రోడ్ లో కర్నపెంటన్న ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ నేత పి.జనార్దన్ రెడ్డి (పిజెఆర్) 17వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గ నుండి ఐదుసార్లు పి.జనార్దన్ రెడ్డి (పిజెఆర్) ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఆయన చేసిన సేవలు అభివృద్ధి పనులు మరవలేనివని ఆయన గుర్తు చేశారు. పిజెఆర్ ఆశయాలు యువతకు ఆదర్శం అని ఆయన అన్నారు. కార్మిక





నాయకుడిగా మంచి గుర్తింపు పొందారని దానికి తోడు తన రాజకీయ జీవితం ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్క పెంటన్న, సంజీవరావు, సునీల్ యాదవ్, కర్క నాగరాజు, లక్ష్మీనారాయణ, నజీర్ బాయ్, రేష్మ, జెర్రిపాటి రాజు, సోను, అలీ భాయ్, ముస్తఫా, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, జావేద్ భాయ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముల సంచారం

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 28 ప్రజాజ్యోతి**



పెద్దకొత్తపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాముల సంచారం తో స్థానికులు, ఆరోగ్య సిబ్బంది ఆందోళనకు గురవు తున్నారు. శుక్రవారం రాత్రి ఆసుపత్రిలో పామును గుర్తించిన ఆసుపత్రి సిబ్బంది కర్రలతో కొట్టి చంపారు. ప్రాణాలను రక్షించే మాకు రక్షణ లేకుండా పోయిందని ఫార్మసిస్ట్ సంపత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయని ఇకనైనా కనీసం రాత్రి పూట స్నాక్స్ క్యాచర్ ను నియమించాలని ఆసుపత్రి సిబ్బంది అధికారులను కోరుతున్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఏకైక వ్యక్తి పీజేఆర్.

**– ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**



పేద ప్రజలు, కార్మికుల జీవితాల్లో పి.జనార్దన్ రెడ్డి ఇంకా చిరస్థాయిగా నిలిచిపోయే ఉన్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పి.జనార్దన రెడ్డి వర్ధంతిని పురస్కరించు కుని శనివారం కాంగ్రెస్ నేతలు బాలానగర్ లో ఘనంగా నిర్వహించారు. పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత పులి శ్రీకాంత్ పటేల్, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పరెడ్డి, పులి శివకుమార్ గౌడ్, దళిత నేత మధు మోహన్, రవి ముదిరాజ్, సదా గౌడ్, రవి చంద్ర గౌడ్, బాతుల అనిల్, సత్యాపాల్ రెడ్డి, రామ్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకుడు పీజేఆర్

**– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు....**





**కూకట్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలో స్వర్గీయ పిజేఆర్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ వడ్డెర బస్తీలో, గూడ్స్ షెడ్ రోడ్డులో గల పిజేఆర్ విగ్రహం వద్ద మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్మిక, పేద ప్రజల పక్షాన నిలబడి వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు జనార్దన్ రెడ్డి అని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్క పెంటయ్య, జిల్లా గోపాల్, కర్క రవీందర్, గరిగె తుకారాం, విష్ణు, జెల్ల రాము, డాకయ్య, ఇనుగంటి రాజు, శివశంకర్, రవి సింగ్, వెంకట్ స్వామి, అరుణ్, కృష్ణ, పాండు, నరేష్ , సురేష్, చందు, కొండిబ, నిఖిల్ , ప్రదీప్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరి నారులను చలి తీవ్రతతో రక్షించుకోవాలి

**- సంరక్షణ చర్యలుచేపట్టాలి: ఏ.డీ.ఏ. సహాయ డైరెక్టర్ నూతన్ కుమార్.**



కల్హే ర్. డిసెంబర్. 28.ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రంలో పలు గ్రామాల రైతులతో వ్యవసాయ శాఖ సహాయ డైరెక్టర్ మాట్లాడుతూ.చలి తీవ్రత నుంచి వరి నారు మడులను సంరక్షించుకోవాలని.సంరక్ష పద్ధతులను స్థానిక వ్యవసాయ అధికారుల సహాయ సహకారాలు తీసుకొని సంరక్షణ చర్యలు తీసుకోవాలని.నారాయణఖేడ్ డివిజన్ వ్యవసాయ సహాయ డైరెక్టర్ నూతన్ కుమార్ రైతులకు సూచించారు. కల్హేర్ మండలం లోని మీరా?న్ పేట్, నిజాంపేట. మండలం రామిరెడ్డి పెట్ లో రైతులకు పంట సాగు అంశాల పై అవగాహన కల్పించారు.వరి కొయ్యలను పొలంలోనే కలియ దున్నాలని రైతులకు వివరించారు. వరి కొయ్యలను కాల్చడం మంచిది కాదని వాయు కాలుష్యం. మరియు వరి కొయ్యలను కాల్చడం వలన సేంద్రీయ ధాతువులు భూమి సారాన్ని పెంచే నీటి పాములు మేలు చేసే శిలీంద్రాలు. పర్యావరణాన్ని రక్షించే భూమిని సారవంతం కురించే విధంగా తోడ్పడే సాధనంలో రైతులకు తెలిపారు ఏ.ఈ.ఓ వంశీ గౌడ్, ఏ ఈ ఓ కృష్ణవేణి, రైతులు భూమేష్, సత్తయ్య రాములు. సంగయ్య రైతులు పాల్గొన్నారు.

## పిల్లలు విద్యలో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



(ప్రజా జ్యోతి) మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 28

ఈరోజు 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ భూమి రెడ్డి కాలనీలోని ఫాదర్స్ మోడల్ హై స్కూల్ నందు "యుఫోరియా 2024" పేరుతో నిర్వహించిన యానివల్ డే కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాల వ్యవస్థాపకులు సీనియర్ జర్నలిస్ట్ . మంతెన లింగయ్య చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. పిల్లలు పాఠశాలలో నేర్చుకునే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి భవిష్యత్తును రూపొందించుకోవడంలో తల్లిదండ్రులదే కీలక బాధ్యత అని అన్నారు. ఈ ఉరుకుల పరుగుల జీవితంలో తల్లిదండ్రులు మొబైల్ లకే పరిమితం కాకుండా కాసేపు పిల్లలతో మాట్లాడుతూ గడిపినట్లయితే పిల్లలు తల్లిదండ్రుల సూచనలతో బంగారు భవిష్యత్తు ను రూపొందించు కోవచ్చన్నారు. అనంతరం చదువులో, క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు బల్వంత్ రెడ్డి, పెద్ది మల్లేశం, మురళి గౌడ్, వీరారెడ్డి, నాయకులు కుంట వేణు, ఎన్.నాగరాజు, క్యూఆర్ఎస్ఎంఏ ఉపాధ్యక్షులు చింతల మల్లేశం యాదవ్, నారాయణ, ఫాదర్స్ మోడల్ హై స్కూల్ సహ వ్యవస్థాపకులు పద్మ మంతెన, కరస్పాండెంట్ రవళిక పతకోటి, డాక్టర్. రవి కిరణ్ మంతెన తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ పురంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా...

**- రూ.20 లక్షలతో వేసిన రోడ్డును అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్...**

డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ పురం లో రూ.20 లక్షల జిహెచ్ఎంసి నిధులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో వేసిన రోడ్డును డిఈ స్రవంతి, ఏ ఈ రాధాకృష్ణ, స్థానిక ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పరిశీలించారు. ఇందిరా గాంధీ పురంలో గతంలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం తో డ్రైనేజీ నీరు అంతా ఇళ్లలోకి చేరి దుర్గంధ భరితమైన వాసనతో ప్రజలు ఇబ్బంది పడేవారు అని అన్నారు. మంచినీరు కలుషితమవడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతుండే వారిని, రోడ్లు సరిగా లేకపోవడం, స్కూల్ భవనం సరిగా లేకపోవడం, మదర్స్ కూడా బిల్డింగ్ లేకపోతే మదర్స్ ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ విధంగా ఇప్పుడున్న ప్రధాన రహదారిపై ఉన్న రోడ్డును పూర్తి చేయడం జరిగిందని, ఇందిరాగాంధీ పురంలో దాదాపు రోడ్లన్నీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఇంకేమైనా సమస్యలు ఉన్నా పూర్తిగా పరిష్కరించి సమస్యలు లేని ఇందిరాగాంధీపురంగా తీర్చిదిద్దుతామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్ భాయ్, అన్వర్, అఫ్జల్, కైసర్, హస్మతుల్లా ఖాన్, సంతోష్, ఆరిఫ్, బద్రి, శంకర్, ఉదయ్ ముదిరాజ్ పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి, దివంగత నేత పిలిస్తే పలికే నాయకుడు పీజేఆర్...

**- పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

కూకట్ పల్లి, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో పారిశ్రామిక వేత్త రతన్ టాటా జయంతి, మాజీ ప్రధానీ మన్మోహన్ సింగ్ అంతిమ యాత్ర, పి జె ఆర్ వర్ధంతి సందర్భంగా ఈ ముగ్గురు మహనీయుల చిత్ర పటానికి పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో తన కార్యాలయం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక వ్యాపారవేత్త రతన్ టాటా తనకు వచ్చిన ఆదాయంలో సగానికి పైగా చారిటబుల్ ట్రస్టుల ద్వారా వైద్య, విద్యకు సంబంధించి కొన్ని వేల మందికి సహాయాన్ని అందించటమే కాకుండా కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు కల్పించి ఉపాధి అవకాశాలను కల్పించారని అన్నారు. అదే విధంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్బీఐ గవర్నర్ గా, దేశ ఆర్థిక మంత్రిగా, ఒక ప్రధాన మంత్రిగా ఆయన సేవలను దేశానికి అంకితం చేశారని తెలిపారు. దేశంలో ఆర్థిక వ్యవస్థను మెరుగు పరిచారు. పేదల పెన్నిధి స్వర్గీయ పి. జనార్ధన్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కార్మిక మంత్రిగా పేదల పక్షపాతిగా నిలుస్తూ మరియు మెట్రో రైలు ప్రాజెక్టు కోసం పోరాడిన ఏకైక గొప్ప వ్యక్తి పీజేఆర్ అని శ్రీధర్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ రెడ్డి భూపాల్ రెడ్డి, చర్ల రామకృష్ణారెడ్డి, గంగుల రాజిరెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, మాయ బాల నరసయ్య, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శరత్ రెడ్డి, వీరన్న, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, గడ్డం సునీల్, యాదగిరి వడ్డెర, మహేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సాయి బాబా, స్వామి, కృష్ణ రెడ్డి, సంపత్ గౌడ్, రంగా రెడ్డి, రాజు, రమేష్ చారీ, నారాయణ రెడ్డి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.



# విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం-కందడి శ్రీరామ్ ఏబీవీపీ

**- పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్, స్కాలర్షిప్ లు విడుదల చేయాలి**

**- సమస్యలకు నిలయంగా సంక్షేమ హాస్టళ్ళు**

ఇబ్రహీంపట్నం,డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):

గత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే.. ఇప్పుడున్న కాంగ్రెస్ సర్కార్ సైతం అదే బాటలో నడుస్తూ విద్యార్థులకు తీవ్రఅన్యాయం చేస్తుందని ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందడి శ్రీరామ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా వీరపట్నం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రా ష్ట్రం పాలకుల నిర్లక్ష్యం, స్వార్థ పూరిత ఆలోచనలతో ఆర్థిక సంక్షోభంలో సతమతమవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన సంక్షే మ హాస్టళ్ల సమస్యల కుంపటిగా మారాయన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఎబివిపి విద్యార్థుల సమస్యల పక్షాన ఉద్యమిస్తుందన్నారు. ఇ తర రాష్ట్రాల్లో విద్యను 14 శాతం నిధులు కేటాయిస్తే తెలంగాణలో కేవలం 7శాతం నిధులు మాత్రమే కేటా యించారన్నారు. గురుకులల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజాన్ కి గురై మృతిచెందిన ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ప్రేవేటు యూనివర్సిటీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఎక్కడ విద్యార్థుల సమస్యలుంటే అక్కడ ఏబివిపి పోరాటం చేస్తుందన్నా రు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ సర్కార్ ను గద్దె దించేవరకు పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దొంతగోని శివకృష్ణ ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యాంశెట్టి జగదీశ్, వీరపట్నం నగర కార్యదర్శి రుద్రపాల మహేందర్, అశ్వంత్ అజయ్ జశ్వంత్ ఆదిత్య ఆకాష్ సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, వద్దు చదువు ముద్దు డాక్టర్ లయన్స్ బి విజయ రంగా

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



విద్యార్థులు చదువులో ఆటల్లో రాణించాలి సెయింట్ జార్జెస్ స్కూల్ చైర్మన్ మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు సెయింట్ జార్జ్ స్కూల్ లో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కొత్తపేట జిల్లా 320 ఆధ్వర్యంలో ఈ నెల ప్రపంచ మాథమాటిక్స్ డే సందర్భంగా వ్యాస రచన పోటీలు, ఆటల ,పోటీలలో గెలుపొందిన ఉత్తమ ప్రథమ ,ద్వితీయ, విజేతలకు విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్, మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ బి విజయ్ రంగ, లయన్ సైకం రేణుక రెడ్డి జోన్ చైర్మన్, లయన్ మొహమ్మద్ ఇస్మాయిల్ పాఠశాల చైర్మన్ మొహమ్మద్ నయాజ్ పాల్గొని బహుమతులు అందజేశారు. లయన్ విజయ్ రంగ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవ లలో భాగంగా ప్రతి నెల జిల్లా గవర్నర్ లయన్ నగేష్ ప్రోత్సాహముతో ఆరోగ్య శిభిరలు,మానసిక వ్యక్తిత్వ వికాస అవగాహనా కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహిస్తున్నాము అని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టత్మాకముగా తీసుకున్న మత్తు డ్రగ్స్, గంజాయి, లా గురించి చెడు అలవాట్ల నుండి యువతను స్కిల్ డెవలప్మెంట్ సదస్సులు నిర్వర్తిస్తూ ఇకముందు ఇలాంటి అవగాహన సదస్సులను యువతకి, విద్యార్థులకి, నిర్వర్తించి తమవంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రణీత్ ప్రణవ్ ఆర్కేడియాను ప్రారంభించిన ప్రణీత్ గ్రూప్

- దుండిగల్ లో మల్టీఫేజ్ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ లో విల్లాలు, అపార్టుమెంట్లు నిర్మాణం

ఘట్కేసర్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి) :



హైదరాబాద్లో ప్రముఖ స్థిరాస్తి అభివృద్ధి సంస్థ ప్రణీత్ గ్రూప్, దుండిగల్లో కొత్త రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ 'ప్రణీత్ ప్రణవ్ ఆర్కేడియా'కు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. 42 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయబడుతున్న ప్రణీత్ ప్రణవ్ ఆర్కేడియా మూడు విడతలుగా ఉంటుందని ప్రతిదీ ప్రత్యేక లక్షణాలతో 100, 120 అడుగుల వెడల్పైన రోడ్లతో అనుసంధానం కలిగి ఓఆర్ఆర్ కు సమీపంగా ఉన్నందున మెట్రో నగరంలోని ప్రధాన ప్రాంతాలకు సులభంగా చేరుకోవచ్చని, మొదటి విడత లో భాగంగా 21 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయబడే 250 పైగా లగ్జరీ ట్రిప్లెక్స్ విల్లాలు ఉంటాయని, ఈ విల్లాలు 167 నుంచి 350 గజాల విస్తీర్ణంలో 2,200 నుంచి 4,500 చదరపు అడుగుల నిర్మాణంతో ప్రారంభ ధర రూ.1.8 కోట్లు ఉంటుందని, రెండవ విడతలో భాగంగా 8 ఎకరాల విస్తీర్ణంలో 99 పైగా లగ్జరీ డ్యుప్లెక్స్ విల్లాలు, వీటి పరిమాణం 167 నుంచి 214 గజాలు నిర్మాణ విస్తీర్ణం 2,045 నుంచి 2,533 చదరపు అడుగుల నిర్మాణం తో ప్రారంభ ధర రూ.1.5 కోట్లు, మూడవ విడతలో భాగంగానే లగ్జరీ అపార్ట్మెంట్లు 13 ఎకరాల విస్తీర్ణంలో 1,500 పైగా లగ్జరీ అపార్ట్మెంట్లు 1,200 నుండి 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 2 బిహెచ్ కె, 2.5 బిహెచ్ కె, 3 బిహెచ్ రూ.72 లక్షల ప్రారంభ ధర తో నిర్మిస్తామని ప్రణీత్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ కామరాజు తెలిపారు. ప్రత్యేకమైన డిజైన్తో, అందరికీ అందుబాటులో ఉండే, భవిష్యత్తు అవసరాలను తీరుస్తూ కస్టమర్లకు వసతులు కల్పించడం మా ప్రధాన లక్ష్యమని, ప్రాజెక్ట్ను సమయానికి పూర్తి చేయడానికి మా బృందం కృషి చేస్తుంది అని పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో, మూడు ప్రాజెక్ట్ లలో 17 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 1,081 యూనిట్లను కస్టమర్లకు అందించామని 2025 లో మరో 45 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 2,128 యూనిట్లను అందించ బోతున్నామని, అదేవిధంగా, 2025లో 50 లక్షల చదరపు అడుగుల నిర్మాణంతో కొత్తగా మూడు ప్రాజెక్ట్ లను ప్రారంభిస్తామని నరేంద్ర కుమార్ తెలియజేశారు.

# డాక్టరేట్ ప్రధానం మరిన్ని సేవా బాధ్యతల్ని పెంచింది

- డాక్టరేట్ గ్రహీత, మాజీ సర్పంచ్ రాజు నాయక్
- ఎఐసిఆర్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డాక్టరేట్ ప్రధానం
- ప్రజోపయోగ సేవలకు డాక్టరేట్ పురస్కారం
- డాక్టరేట్ పురస్కారంతో గ్రామ ప్రజల సంబరాలు
- అమ్మమ్మ ఫౌండేషన్ పేరుతో మరిన్ని సేవలు

యాచారం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):



డాక్టరేట్ ప్రధానంతో ప్రజోపయోగ సేవలు మరింత విస్తృతం చేసేలా బాధ్యతల్ని పెంచేలా చేసిందని డాక్టరేట్ గ్రహీత, మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్ అన్నారు. నిరంతరం ప్రజోపయోగ పనులకు ప్రజా సేవలకు గాను నందివనపర్తికి చెందిన మాజీ సర్పంచ్ రాజు నాయక్ కు ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అత్యున్నత పురస్కారం గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. బెంగళూరులో శనివారం నిర్వాహకులు రాజు నాయక్ కు డాక్టరేట్ ను బహుకరించారు. రాజు నాయక్ నిరుపేద కుటుంబంలో పుట్టి అంచలంచలుగా ఎదుగుతూ రాజకీయ ప్రస్థానంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తన రాజకీయ ప్రస్థానం సర్పంచ్ గా మొదలై ఎంపీటీసీగా గెలిచి ఎంపీపీగా విశిష్టమైన సేవలు అందిస్తూ ప్రజల్లో ప్రత్యేక స్థానాన్ని సంతరింపజేసుకున్నారు. రాజకీయ రంగంలో రాణిస్తూనే సేవా రంగంలో తన సేవా తత్పరతను చాటుకున్నాడు. ప్రజోపయోగార్థమై ఉచిత వైద్య శిబిరాలు, కంటి వైద్య శిబిరాలు, రక్తదానంతోపాటు మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచి పేదల పట్ల ఔదార్యాన్ని చాటుకున్న రాజు నాయక్ కు పురస్కారం లభించడం పట్ల గ్రామస్తులు సంబరాలు చేసుకున్నారు. ప్రజోపయోగ పనుల్ని గుర్తించి రాజు నాయక్ కు డాక్టర్ ప్రదానం చేశామని నిర్వాహకులు స్పష్టం చేశారు. తన అమ్మమ్మ పేరుతో ఏర్పాటుచేసిన ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్ని విస్తృతం చేయనున్నట్లు రాజు నాయక్ పేర్కొన్నారు. తన సేవల్ని గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేసిన ముర్తూజ గూడ గ్రామస్తులు



మొయినాబాద్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మున్సిపాలిటీలో ముర్తూజ గూడ గ్రామాన్ని విలీనం చేయాలని శనివారం ముర్తూజ గూడ గ్రామానికి చెందిన గ్రామస్తులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వినతి పత్రం అందించారు. మొయినాబాద్ మున్సిపాలిటీలో ముర్తూజ గూడ గ్రామాన్ని విలీనం చేయాలని జిల్లా కలెక్టర్ ని నారాయణ రెడ్డి కోరారు. గ్రామస్తులు బిజెపి మండల ఉపాధ్యక్షుడు పాలమాకుల యాదయ్య యాదవ్ . సామ రాజేందర్ రెడ్డి. విజయ రాజు. కానాపురం రవీందర్. వడ్డే రమేష్. రాగుల చంద్రశేఖర్. పాల్గొన్నారు.

## అజిత్ నగర్ గ్రామానికి చెందిన మహిళా అదృశ్యం

మొయినాబాద్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి)



మహిళా కనిపించకుండా పోయిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అజిత్ నగర్ లో జరిగింది. ఇందుకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు మొయినాబాద్ మండల పరిధిలోని అజిత్ నగర్ గ్రామానికి చెందిన. దర్గా సంజీవ్ కుమార్. తన చెల్లెలు సంధ్య 22 సంవత్సరాలు. ప్రవేట్ ఉద్యోగి. వి. ఆర్. కె . కళాశాలలో ప్రవేట్ ఉద్యోగి. ఉద్యోగానికి వెళు న్నానని. అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదు. సంజీవ్ తన చెల్లెలి సంధ్య కోసం చుట్టుపక్కల అన్ని ప్రాంతాలలో వెతికిన ఎలాంటి ఆచూకీ దొరకలేదు. తను పనిచేస్తున్న కళాశాలలో లేకపోవడంతో. వాళ్ల తెలిసిన బంధువుల దగ్గర కూడా లేకపోవడంతో. ఈ మేరకు సంధ్య అన్న సంజీవ్ మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

- ఎంపీడీవో నరేందర్ రెడ్డి
- 9,120 దరఖాస్తుల పరిశీలన, 66.24 శాతం సర్వే పూర్తి



యాచారం, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):

పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలో తాడిపర్తిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శనివారం ఎంపీడీవో పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులందరికీ లబ్ది చేకూర్చేలా మొబైల్ యాప్ ద్వారా క్షేత్ర స్థాయిలో పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. సర్వే మందకొడిగా కొనసాగుతుందని ఈ క్రమంలో సర్వేకు ఎదురవుతున్న సమస్యలతో పాటు ఆన్లైన్ లో అప్ లోడ్ చేసిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 26 నాటికి గ్రామాల్లో 9,120 దరఖాస్తుల పరిశీలన, 66.24 శాతం సర్వే పూర్తి అయినట్లు పేర్కొన్నారు. సర్వే వేగవంతం పై ప్రభుత్వం దృష్టి సారించిందని గ్రామస్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.